లక్షణసారసంగ్రహము

శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావు, బి. ఏ., బి. ఇడి.

లింగమగుంట తిమ్మకవి రచించిన లక్షణసారసంగ్రహమను పేరుగల సులక్షణసారము యొక్క తాళపత్ర ప్రతిదొరికిన విధమును మొదటఁగొంత చెప్పవలసియున్నది. గుడియాత్తములో నొకరి వద్ద నొకచిన్నతాళపత్రముల కట్టయున్నదని విని యతని నొకయేఁడా దిగావేడితిని ఎట్టకేలకు దానిని నాకతఁడిచ్చెను. కతనికి నాతాటాకుల కట్టలో నేమి కలదో తెలియదు కాని దానిని నాచేతఁబెట్టిన మఱు క్షణమునుండి, తిరిగి యిచ్చివేయుమని ప్రాణముఁ దీసినాఁడు. అంతట వానిలో ముఖ్యమైన వానిని గ్రహించి తక్కిన తుకుళ్ళను వానికి నిచ్చి వేసితిని. తనకట్ట తనకుఁజేరినదని బ్రహ్మానంద భరితుఁడై నాఁడు. నాకునిచ్చునప్పటికె వాని కట్టలోఁ గొన్నిటి నెలుకలు, పురుగులు కొట్టివేసినవి. తక్కినవాని గతికూడ నంతియే. ఇట్టికారణములచే నతఁడు తనపేరు నిష్పట్టునఁ బ్రకటింపఁబడు భాగ్యమునుఁ గోల్పో యినాఁడు.

నేను చేఁజిక్కించుకొన్న కట్టలో సులక్షణసార భాగమేగాక, కవిరాజు వేంకటరాజు అను నతని సూర్యచ్ఛందము - దీనికి మొదలు లేమ-కవిగజాంకుశము; కవివాగ్బంధము గలవు. వీనిలో సూర్యచ్ఛం దము కొత్తగ్రంథము.

నేను 1921 లో వెలుఁగెప్పించిన సులక్షణసారము మీఁద వెల్లంకి తాతంభట్టు రచితమనియే కలదు. అదిసజముగా విచారింపఁ దగిన విషయము. ఏలయన, శ్రీకందుకూరి వీరేశలింగముగారు 1899 లో నచ్చువేసిన కవుల చరిత్రములో సులక్షణసారము తిమ్మ కవి కృతమని స్పష్టముగా వ్రాసినారు. వావిళ్లవారటు పిమ్మటనైనను దామి చేసినలోపమును గ్రహించి సవరించుకొన్నారు. నే నీ లక్షణ గ్రంథభాగమును సవరించుటలో వావిళ్ళవారు 1955 లో నచ్చువేసిన

సులక్షణసారమునుండియే అధిష్ఠానికలలో నెల్లెడలనుఁ బద్యసంఖ్యలఁ జూపినాను.

లింగమగుంట తిమ్మకవి కవిపండిత వంశమునకుఁ జెందినవాఁడు. నెల్లూరు జిల్లాలోని గుండ్లకమ్మ (కుండికానది) యేటితీరమున లింగమగుంట గ్రామమున్నది. ఇందునసింపుటచే నీవంశమువారికి లింగమగుంట యింటిపేరైనది. వీరివంశవృక్షము —



(రామకవి వ్రాసిన చతుర్వాటికా మాహాత్మ్యములోని తిమ్మకవి వ్రాసిన సులక్షణసారములోని వంశవర్ణన పద్యములనుండి పైవంశవృక్షము వ్రాయఁబడినది. రెండు పుస్తకములలోఁ జెప్పఁబడిన వానిలో స్వల్పభేదములు లేకపోలేదు. రామకవి తన తండ్రిపేరు,

రామయని జెప్పగా, తిమ్మకవి లక్ష్మణ యని చెప్పినాఁడు. మొత్తము మీఁద నివి విశేష ప్రమాదకరమైన భేదములై, సిద్ధాంతములను దాఱుమాఱుచేయునవి గాకుండుటచేఁ బ్రస్తుతము విడువబడినవి.)

పై వంశములోని వారిలో -

(1) సర్వకవి కవిసార్వభౌముఁడని వర్ణింపఁబడినాఁడు. ఇతఁడు క్రీ. శ. 1500 ప్రాంతపువాఁడు కావచ్చును. రచించిన గ్రంథము లేవో తెలియవు.

(2) రామకవి క్రీ. శ. 1550 ప్రాంతపువాఁడు కావచ్చును. ఆనందకానన మాహాత్మ్యము, చతుర్వాటికా మాహాత్మ్యము, వేంకట మాహాత్మ్యము, మత్స్యపురాణము, వామనపురాణమునను గ్రంథము లను రచించెను. వీనిలోఁ జివరి మూఁడు లభించుటలేదు. ఇతఁడు సుప్రసిద్ధకవియైన తెనాలి రామలింగని యల్లుఁడు.

(3) తిమ్మకవి క్రీ. శ. 1560 ప్రాంతపువాఁడు. అన్నదమ్ము లిరువురునుఁ జిక్కంభట్టరుయొక్క శిష్యులు. ఇతఁడు రామభక్తుఁడు. తిమ్మన సులక్షణసారమును రచించెను. బాలబోధయను మఱియొక లక్షణగ్రంథమునకుఁగూడఁ గర్తయని పండితులుగొందఱు చెప్పు చున్నారు. దీనిని గుఱించి కొంచె మిక్కడ వివరించెదను.

"బాలబోధ ఛందస్సుకర్త పేరెఱుంగరాదు. అందు బహు ప్రాచీన గ్రంథము లుదాహృతములయ్యెను. ప్రాచ్యలిఖిత పుస్తక శాలలోఁ గొంత, మానవల్లి రామకృష్ణకవిగారి దగ్గఱఁ గొంతకలదనని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చెప్పిరి. మానవల్లి రామకృష్ణకవిగారు దీనికి బాలబోధమనియు, గవిసంజీవినియనియు సందిగ్ధనామములుగల వని వ్రాసియున్నారు. "లింగనుగుంట తిమ్మన బాలబోధచ్ఛం దస్సును వ్రాసినట్లు పాకనాఁటియందుగల కొలూరి యాంజనేయ కవి తనసుకవి కర్ణామృతమను లక్షణ గ్రంథమున నుడివియున్నా"

డని శ్రీ నిడదవోలు వేంకటరావుగారు వ్రాసియున్నారు. ♦ ఈలక్షణ గ్రంథమింతవఱకు ముద్రణ భాగ్యమును నోచుకొనలేదు గాన దీనిని గుఱించి యధికముఁగా జెప్పుటకు వీలు లేదు.

లక్షణ గ్రంథములలో కెల్ల లింగనుగుంట తిమ్మన వ్రాసిన సులక్షణసారమునకు మిక్కిలి జనత (పాప్యులారిటి) గలదు. కాని యాజనతయంతయు గణములు, యతులు, ప్రాసలు దెలుపు భాగమునకే, కాని మిగత దానికిఁ గాదు. కావున నాగణాదుల భాగమే క్రీ. శ. 1862 లో ముద్రణకెక్కినది.

సులక్షణ సారములోఁ గొంతభాగమే యచ్చున కెక్కినదని ముద్రాపకులు, పండితులు క్రమక్రమముగా గ్రహించిరి. మిగత భాగమునకై కొందఱు శ్రమపడినారు. కాని లాభించలేదు. ఇతర గ్రంథములలో నుదహరింపఁబడిన పద్యములను మాత్రమే యొక చోటఁజేర్చి తృప్తినొందవలసివచ్చినది.

శ్రీ వీరేశలింగముగారు తమ కవులచరిత్రలోఁ జెప్పిన సులక్షణసారము చిన్నది కాదు. వారి కంటఁబడిన పుస్తకము పెద్దదియే. కాని యదియేలకో యచ్చునకు రాలేదు. దానిగతియేమైనదో కూడ తెలియదు. ఇప్పుడు నాకుదొరకిన పుస్తక భాగములో వారుదాహరించిన కవులపేరులు, పద్యములు చాలవఱకు గలవు.

నాకు దొరకిన పుస్తకములోఁ దిమ్మకవి తన వంశాదికమును గుఱించి చెప్పికొన్న పద్యములకుఁ బిమ్మట నక్షరముల, గణముల యొక్క యాధ్యాత్మిక ప్రభావము (స్పిరిచ్యుయాలిటి) గలదు. ఈమాత్రము గ్రంథమైనను లభించినదే!

నాకులభించిన పుస్తకము లింగనుగుంట తిమ్మన రచించిన సులక్షణసార మౌనా, కాదా యను ప్రశ్నయుత్తరమును గోరు

♦ చాగంటి శేషయ్యగారి యాంధ్రకవి తరంగిణి సం 9. పుట 185.

చున్నది. అట్టిప్రశ్నకుఁదగిన కారణము లేకపోలేదు. సాధారణముగా శాస్త్రగ్రంథములలో ననేక ముఖ్యకవుల గ్రంథములనుండి భాగముల నెత్తి యొకచోట వ్రాసికొను నాచారముగలదు. ఇట్టివి సంకలన గ్రంథములు. నాకు లభించిన పుస్తకము గూడ నొక సంకలన గ్రంథమేనా?

తిమ్మకవి తనవంశాదికమును గుఱించి చెప్పుకొన్న మీఁదట గ్రంథరచనకుఁ దొడంగినాఁడు. ఈగ్రంథములో నున్న పద్యములే మిగత లక్షణగ్రంథములలోఁ దిమ్మకవి గ్రంథములోనివి యని యుదాహరింపఁబడినవి. సులక్షణసారములోనివని వీరేశలింగముగారు తమ కవులచరిత్రలో నెత్తి చూపించిన కవుల నామములు, పద్యములు నాగ్రంథములోఁగలవు. తిమ్మకవి క్రీ. శ. 1560 ప్రాంతపువాఁడు. ఈగ్రంథభాగములో నుదాహరింపఁబడిన కవులు, నామములు గ్రంథములు క్రీ. శ. 1560 కి పూర్వపువెగాని తర్వాతివి కాఁజాలవు కదా! కావున నిది సులక్షణసార భాగమేగాని వేఱొండుకాదని ఖండితముగాఁ జెప్పవచ్చును. ఈభాగ మొక పూర్వప్రకరణమైనను గాకుండుటచే, ఇది గద్యకైనను నోచుకొనలేదు.

లింగమగుంట తిమ్మకవికాలమును గుఱించివాదోపవాదములు లేవు. ఇతఁడు క్రీ. శ. 1560 ప్రాంతపువాఁడనియె పెక్కుమంది యుద్దేశము. ఇతనికిఁగొంచెముగా ముందువెనుకలనున్న లక్షణకవుల నామములనుఁ దెలిసికొనవచ్చును.

వెల్లఁకి తాతంభట్టు	క్రీ. శ.	1480	ప్రాంతము
చిత్రకవి పెద్దన్న	,,	1550	,,
ముద్దరాజు రామన	,,	1550	,,
లింగమగుంట తిమ్మకవి	,,	1560	,,

తిమ్మకవి వ్రాసిన లక్షణగ్రంథమునకు సులక్షణసారమను, పేరొక్కటియెగలదా, లేక మఱియొక పేరు గూడ నున్నదా? నాకు దొరకిన తాళపత్రప్రతిలో ప్రారంభ పద్యమునకు మున్ను లక్షణ సార సంగ్రహమనియే కలదు, కాని వేఱొక్కటి లేదు. కావున దీని ముఖ్యనామము లక్షణసారసంగ్రహమనియు, సులక్షణసారమనునది రెండవ పేరనియు గ్రహింపవచ్చును. ఈపుస్తకముయొక్క అసలుపేరు లక్షణసార సంగ్రహమని దెలియక పోవుటచేఁ బెక్కుచిక్కు లేర్పడినవి.

తిమ్మకవి కంటె నించుక పూర్వుఁడైన చిత్రకవి పెద్దన్న యొక్క లక్షణసారసంగ్రహమును రచించియున్నాఁడు. ఇట్లు వీరిరువురు రచించిన గ్రంథములకు నొకే పేరుండుటచేఁ జిక్కులు ప్రాప్తించుటలో చిత్రము లేదు. కాఁబట్టి దీని రెండవ పేరైన సులక్షణసారము ప్రచారములోనికి వచ్చినది.

మానవల్లి రామకృష్ణకవిగారు కొన్నిచోట్ల లక్షణసార సంగ్రహమనియు, దానికర్త పెద్దన్నలేక చిత్రకవి పెద్దనయనియుఁ జెప్పుచు, నందుహరింపఁబడిన కవులను, కావ్యములను, గుఱించి చెప్పిరి. చిత్రకవి పెద్దన్న వ్రాసిన లక్షణసార సంగ్రహము మనకు లభించినది; ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించిరి. కాని మానవల్లి రామకృష్ణకవిగారు చెప్పిన కవుల నామములు గ్రంథములు నందు మచ్చునకైనఁ గన్పింపవు. లక్షణసారసంగ్రహమును చిత్రకవి పెద్దన వ్రాసెనను విషయ మెఱిఁగిన రామకృష్ణకవిగారికి మొదలు తుదలు లేని లక్షణసారసంగ్రహ ప్రతియోదియో లభింపఁగా, దానిని వారు చూచి యది చిత్రకవి పెద్దన రచించిన గ్రంథముగా భావించి, పైవిధముగా వ్రాసియున్నారనియు, వారికి దొరికినప్రతి పెద్దన విరచితము కాదనియు, నిప్పుడు స్పష్టమగుచున్నది. తిమ్మకవిమాత్రమే

తన లక్షణసారసంగ్రహములో నితరకవులను, కావ్యముల నెన్నింటి నైన నుదాహరించియున్నాఁడు. పెద్దనయట్టిపనినిఁ దలపెట్టలేదు. కాబట్టి యుదాహృత పద్యములుగల పెద్దపుస్తకమేదో పెద్దనవ్రాసినది గలదని మనము భావింపనక్కఱలేదు. పెద్దన తనగ్రంథమున లక్ష్యములనన్నింటినిఁ దానే వ్రాయుటచేతఁగాఁబోలు తిమ్మన యితరుల లక్ష్యములను జూపుపుస్తకమును వ్రాయుటకు దొరగొని, దానికిఁకూడ నదియే పేరుఁపెట్టినాఁడు. పెద్దన తిమ్మనలు వ్రాసిన పుస్తకముల పేరొక్కటియే యగుటచేత నింతగజిబిజిపుట్టినది. తిమ్మన తనపుస్తకమునకు లక్షణసారసంగ్రహమనిపేరు పెట్టుకొని, దానిని మంచిలక్షణసారముగాఁ జేసెదనని ప్రతిజ్ఞ చేసినాఁడు.

క. లక్షణశాస్త్రము లెల్లఁ బ
రీక్షించుటఁ గొంతకొంత యెఱిఁగిన వాఁడన్
లాక్షణికా నుగ్రహతసు
లక్షణసారం బొనర్తు లక్ష్యము లమరన్.

పుస్తకతత్త్వమును దెల్పుటయే తర్వాత దానికిఁ బేరై వెలసినది. పేర్లలోని గజిబిజిని లోకులు సులక్షణసారమును నేరిడి తీర్చినారు.

లక్షణసారసంగ్రహమను మఱియొక A Triennial catalogue of Manuscripts 1913-14 to 1915-16. R No. 235 పుట 691 పుస్తకమున్నది. ఇది సంకలన గ్రంథము. కూర్పరిపేరు దంతి యప్పకవియని భావింపబడు చున్నది. ఇది సమగ్రముగానున్నది. దీనిలో సులక్షణసారము, కవి జనాశ్రయము. అనంతచ్ఛందము, వాదాంగచూడామణి, కవిసర్వ గారుడము మున్నగు గ్రంథముల భాగములుగలవు. ఇందలి ప్రారంభ పద్యము సులక్షణసార పద్యముకంటె వేఱుగానున్నది. ఇది తిమ్మకవి కృతమగు సులక్షణసారముకంటె వేఱు.

లక్షణసారసంగ్రహమను నామమునకు ముందొకపదమునుఁ జేర్చి పేరుమార్చిన లక్షణశాస్త్రజ్ఞులు గొందఱున్నారు. కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసారసంగ్రహమును, ఉప్పులూరి వేంకటరెడ్డి సకల లక్షణసారసంగ్రహమును గూర్చిరి.

తిమ్మకవికృత లక్షణసార సంగ్రహము కొంత చిత్రముగా నున్నది. సంస్కృత గ్రంథములనుండియు, తెలుఁగు పుస్తకముల నుండియు నుద్ధృతములనెత్తి కనఁబఱచుటయే గాక గ్రంథాదుల నామాదులను సంస్కృత భాషలోనే యిట్లు తెలియఁజేసినాఁడు. ఉదాహరణములు:—

'ఆంధ్ర భాషాయామ్- అధర్వణఛందసి' 'కవి సర్పగారుడే' 'మగణస్య' ఇత్యాదులు.

ఇట్లు కవి తనకుఁగల సంస్కృతభాషాభిమానమును వెల్లడి చేసికొన్నాఁడు. లేఖకుల ప్రమాదము వలననే అక్కడక్కడ నట్టి సందర్భములలోఁ దెలుఁగు పదములు దొర్లినవి అట్టివానిని నేను మార్చలేదు.

లక్షణగ్రంథములను రచించుటలోఁ బ్రాచీను లొకొక్కరొక్క పద్ధతినవలంబించినట్లు తోఁచుచున్నది. కొందఱు అక్షరాదుల యాధ్యాత్మిక ప్రభావము (స్పిరిచ్యుయాలిటి)నకుఁ బ్రాముఖ్యము నిచ్చి రచించినారు-కవివాగ్బంధము, కవిరాజ గజాంకుశమునిట్టివియే మఱియుఁ గొందఱు గణయతి ప్రాసవృత్తాదులను బ్రధానముగా నెంచినారు- అనంతుని ఛందస్సు, ముద్దరాజు రామనకవిసంజీవిని, మొదలగునవి. ఇంకను గొందఱు వ్యాకారణాద్యలంకారములఁగూడ నదనముగా జేర్చినారు- కావ్యాలంకారచూడామణి, అప్పకవీయము వంటివి.

ఇప్పుడు దొరకిన యీసులక్షణసార భాగములో సత్కవిగణ్యుల దివ్యత్వము చెప్పబడినది. తిమ్మకవి వ్రాసిన పూర్తి గ్రంథ మెట్లుండునో మనమూహించు కొనుటకుఁగూడ నొక చక్కని మార్గ మున్నది. ఈకవిగ్రంథమును సన్నిహితముగా ననుసరించి గ్రంథరచన చేసినవాఁడు కస్తూరిరంగకవి. అతని గ్రంథము పేరు ఆనందరంగ రాట్ఛందము. సులక్షణసారము పోయినను కస్తూరిరంగకవి గ్రంథము మిగిలిన యెడల సులక్షణసారము నూటికి దొంబది పాళ్లు మిగిలిన దనియే చెప్పవచ్చును. కాఁబట్టి మనకు దొరకనిభాగము రంగకవి యొక్క ఆనందరంగ రాట్ఛందములోని తక్కినభాగమువలె నుండునని యూహింపవచ్చును.

లక్షణసారసంగ్రహములో ననేక కవులనామములు కావ్యములు నుద్ధరింపబడినవి. వాని నిక్కడ సంస్కృతమునకును, తెలుఁగునకును వేఱువేఱుగా వర్గీకరించిచూపెదను.

సంస్కృత లక్షణ గ్రంథములు	
1 అలంకార చూడామణి	10 సాహిత్యచంద్రోదయము
2 అలంకార సంగ్రహము	11 సాహిత్య చూడామణి
3 కవికంఠపాశము	12 సాహిత్య రత్నాలయము
4 కవిరాక్షసుఁడు.	13 సాహిత్య రత్నాకరము
5 గోకర్ణఛ్ఛందస్సు (ఋషి ప్రోక్తే)	
6 చమత్కార చంద్రిక	
7 నానాలంకారము	
8 లక్షణాదినికాయము (వీరాద్యుడు)	
9 వృత్తరత్నాకరము (కేదారకవి)	

సంస్కృతోదాహృత గ్రంథములు
1 అమరుకము
2 ఉత్తరరామాయణము
3 ఏకావళి
4 కాలనిధానము
5 కుమార సంభవము (కాళిదాసు)
6 కుసుమాయుధ వ్యాకరణము.
7 కృష్ణజయము (కృష్ణభట్టు)

8 కేదారకవి

(వృత్తరత్నాకరమా?)

9 గణితశాస్త్రము

10 ఛప్పన్నము

11 తర్కభాష

12 నలోదయము

13 భారవి

14 భోజరాజీయము

15 మంత్రిదర్పణము

((శంకరాచార్యులు)

16 మణిదర్పణము

17 మాఘము

18 రఘువంశము

19 వామనశకునము

20 శివభద్రము

21 శ్యామలా దండకము

22 సార్వభౌమకవి

23 సాహ సాంకము

(పృథ్వీధరాచార్యులు)

24 సూర్యసిద్ధాంతము.

ఆంధ్ర లక్షణగ్రంథములు

1 ఆథర్వణ ఛందస్సు

2 అనంతుని ఛందస్సు

3 ఉత్తమగండ ఛందస్సు

4 కవిరాజగజాంకుశము

5 కవి సర్పగారుడము

6 కావ్య చింతామణి

(తాతంభట్టు

7 కావ్యాలంకారచూడామణి

(విన్నకోట పెద్దరాజు,

8 గోకర్ణచ్ఛందము

9 వాదాంగచూడామణి

10 విశ్వేశ్వరచ్ఛందము

11 వేములవాడ భీమకవి

(పుస్తకము నేరు లేదు)

12 శ్రీధరచ్ఛందస్సు.

ఆంధ్రోదాహృతగ్రంథము

---

1 అరణ్యపర్వము

(పరిబంధ పరమేశ్వరుఁడు)

2 ఆదిపర్వము

(శబ్దశాసనుఁడు)

3 కల్పవల్లరి

4 త్రిస్థలిదండకము

(నంది తిమ్మన)

5 ద్వితీయ స్కంధము

(భాగవతము)

6 యుద్ధకాండము

(రామాయణము)

7 విరాటపర్వము

(ఉభయకవిమిత్రుఁడు)

8 శరభాంకుఁడు

పై వానిలోఁ గొన్ని నూతనములు. కల్పవల్లరి కొత్త పేరు. సర్వత్రిపాదాంగచూడామణి యనియే పేరుగలదు; పాదాంగచూడామణి మొదలగు పేరుచూర్పులతోఁ గానఁరాఁదు. ఇది మల్లన్న కృతమని యితరలక్షణ గ్రంథములనుండి తెలియుచున్నది.

కవిరాజగజాంకుశము పేరొకతూరియైనఁ జెప్పఁ. జిక్కనిగాని కవి వాగ్బంధము పేరు స్పృశింపఁబడనైనలేదు. కాఁబట్టి తిక్కన సోమయాజికృతమని చెప్పబడెడు నీగ్రంథము నిజముగా తిక్కనదిగాక అతని పేరున వేరెవరో కూర్చినదని దృఢముగ జెప్పవచ్చును భీమకవి యూది కవిగాఁ బేర్కొనఁబడినాఁడు. అతని పుస్తకము పేరు సూత్రము చెప్పఁబడలేదు. అట్లే రేచని పేరెత్తఁబడలేదు. అటులే కవిజనాశ్రయము పేరు గూడలేదు. ఇందుఁ బేర్కొనఁబడిన లక్షణ గ్రంథములలోఁ గొన్ని ఇతర లక్షణగ్రంథములలో సూత్రమె గుర్తింపఁబడుచున్నవి; విడిగ్రంథములు దొరకుటలేదు, పై జెప్పఁబడిన గ్రంథములలో, మనకుఁదెలిసింతమట్టుకు నొకటిఁ గూడ క్రీ. శ. 1550 దాఁటివచ్చునది లేదను విషయమును గుర్తింపవచ్చును.

ఈలక్షణసార సంగ్రహమును కస్తూరిరంగకవి జాలవఱకు ననుసరించి నాఁడని ముందే చెప్పియుంటిని. కానికేవలము గుడ్డిగానను కరించలేదు, ఒకొకఱయెడమూలములోని యంశములను విడిచిపెట్టి నాఁడు. ఒకపెద్దభేదమునుఁజెప్పెదను. తిమ్మకవి యక్షరమూలములోని యేఁబదియక్షరములయొక్క తాత్త్విక ప్రభావము నేఁబదిపద్యములలో వ్రాసినాఁడు. ఇవిచాలవఱకు సంస్కృతమునకుఁ దెలుఁగే. సంస్కృతములో దీనిని పాణిని వ్రాసినాఁడని కవిరాజు వేంకటరాజ కృతసూర్యచ్ఛందమునుండి తెలియుచున్నది. ఆయేఁబదిపద్యముల

లోని భావమును రంగకవి రెండుచూడు పద్యములలోఁ జక్కగ నిమిర్చినాఁడు. కాబట్టి రంగకవి కొన్ని పట్టులలోఁ గొంతస్వతంత్రించి నాఁడని చెప్పవలసియున్నది

సులక్షణసారములో నక్కడక్కడ టీకావివరణలుగలవు. ఇవి వ్యావహారిక భాషలోనున్నవి. తిమ్మకవియే వీనినిరచించియుండునని వేఱుగఁ జెప్పనవసరములేదు. కస్తూరి రంగకవి వీనిలోఁ గొన్నిటిని గ్రాంథికములోనికి మార్చినాఁడు ఉదాహరణము:-

తిమ్మకవి టీక:- శ్రీకారం బెటువలెనంటె- శవర్ణ, రేఫ, ఈకారములు కూడగా శ్రీకారమాయెను. అందు శవర్ణరేఫలకు గ్రహంచందుడు. కనుక ఈకారానకు గ్రహం సూర్యుడు. వారిద్దరి కన్యోన్యమైత్రి, కనుక శవర్ణ ఈకారములకధి దేవత లక్ష్మి. రేఫకు అగ్నిదేవత. అయితేనేమి అగ్ని లక్ష్మిప్రియుండు. ఇందుకు సమ్మతి- (లక్షణ. నా వ 220).

కస్తూరి రంగకవి-

శవర్ణమును ఈకారమును రేఫయును గూడిన శ్రీకారమయ్యెను. అందు శవర్ణ రేఫలకుఁ జంద్రుఁడుగ్రహము. ఈకారమునకు సూర్యుఁడు గ్రహము, గనుక వారికిద్దఱికి నన్యోన్యమైత్రి. ఈకారశవర్ణముల కధి దేవత లక్ష్మిదేవి, రేఫ కధిపతియగ్ని-

(ఆనం రం. ఛం. వ 142)

ఈలక్షణసారసంగ్రహభాగములో 248 గద్యపద్యములున్నవి. వీనిలో 48 వఱకు వావిళ్ల వారు బ్రకటించిన సులక్షణసార ప్రతిలోఁ గన్పడుచున్నవి ఆగ్రంథపరిష్కర్తలు మిగులశ్రమపడి, యితర లక్షణ గ్రంథములను బరిశీలించి, వానిని జేర్చినారు. వారుపడిన శ్రమ

బహు బ్రశంసనీయము. వారిచే నితరగ్రంథములనుండి సేకరింపఁబడి నట్టి యాపద్యములు మూలగ్రంథమైన లక్షణసారసంగ్రహములో నేక్రమములో నున్నవో యిప్పుడు పరిశీలింపవచ్చును. ఈపుస్తకములోఁ బాఠాంతరముల నట్లేయుంచితిని. దీనిలోని పద్యములకు సంఖ్యలను నేనిచ్చితిని.

పీఠికను ముగించుటకు ముందీతాళపత్రి ప్రతినిగుఱించి మఱి యొక మాటచెప్పవలసియున్నది దీనిని వ్రాసినలేఖకుఁడు నావలెనే పండితుడుగాఁడు. ఉత్సాహవంతుఁడు. అతని యుత్సాహమువలననే మనకీ పుస్తకభాగ్యముదక్కినది. కాని పాండిత్యము లేకపోవుటచేఁ బాక్తియొక్కంటికిఁ బదితప్పులకుఁ దక్కువలేనిపంక్తి యీగ్రంథములో లేదు. ఇతరగ్రంథముల సహాయమున దీనిలో నొకమూర్ఖమును గనుఁగొనఁగలిగితిని. అట్టిసహాయము లేనిచోట్ల సంస్కరణముఁ దగ్గించితిని, ఉన్నబాధలకుఁదోడు మఱియొకటికలదు. తాళపత్రప్రతిలో అరసున్నలన్నియు నిండుసున్నలుగానుండును వానిసంస్కరణ వేఱొక పని. ఇట్టిది బహుబాధకరమైన కార్యమైనది. శక్తివంచనలేక కృషి చేసితిని.

లక్షణసారసంగ్రహము

అను

(సులక్షణ సారము)

సీ॥ శ్రీ వైష్ణవహితుండఁ జిక్కయ భట్టరు
శిష్యుఁడ గవితావిశేష శేష
తులితసర్వార్యుపౌత్రుఁడ, లక్ష్మణయకుఁ ది
మ్మాంబకు సుతుఁడ, వీరనకు, మూర
నకు, రామకవివర్యునకు ననుజన్ముఁడ;
నా రామకవి చెప్పినట్టి మహిత
మత్స్యపురాణ, వామనపురాణాది స
త్కవితలకెల్ల లేఖకుఁడ, నృద్ధ

గీ॥ కుంతికాతీరలింగమగుంటనామ
పట్టణస్థితికుఁడ, సౌభాగ్యయుతుఁడ,
నాదిశాఖాప్రవర్తన సమరువాఁడఁ,
గాశ్యపసగోత్రుఁడను, దిమ్మకవిని నేను. 2

క॥ లక్షణశాస్త్రములెల్లఁ బ
రీక్షించుటఁ గొంతకొంత యెఱిఁగినవాఁడన్,
లాక్షణికానుగ్రహాత సు
లక్షణసారంబొనర్తు లక్ష్యము లమరన్. 3

తే॥గీ॥ కొందఱెంచు లక్షణములు కొందఱెంచ,
రందఱును నెంచినవి కొన్ని, యవియునవియు
దొరయఁగాఁగూర్చి కవిసమ్మతులను వ్రాయు
దొకటికొకటి సంస్కృతాంధ్రోక్తు లెనయ.

తే॥గీ॥ "గ్రంథపామగ్రిగలుగుటఁ బ్రతిపదమున
కన్నిలక్షణములు వ్రాయుఁ" డనిన నందు
గ్రంథవిస్తార మగుఁగానఁ గవిత సూక్ష్మ
మెన్నిటను బొందుపడు నన్నియే లిఖింతు. 5

1. అవతారిక

సాహిత్యరత్నాకరే-

శ్లో॥ ఛందోజ్ఞానమిదం పురాత్రిణయనాల్లేభే శుభం సంగ్రహాత్
తస్మాత్రాప్య సనత్కుమారక? స్తతోఽగస్త్య స్తతో వాక్పతి
తస్మాద్దేవపతి స్తతః ఫణిపతి స్తస్యానుజః పింగళ
స్తచ్ఛిష్యైర్మునిభి ర్మహాత్మభిరిదం భూమౌ ప్రతిష్ఠాపితమ్. 6

ఆంధ్రభాషాయామ్ అథర్వణఛందసి-

ఆ॥ వె॥ ఇందుమౌళివలన నందిగాంచిన ఛంద
మెలమిఁజదివి రొకరివలన నొకరు
లలి సనత్కుమార కలశజ జీవ వృ
త్రారి శేష పింగళాఖ్యు లోలి. 7

అథాథావసే (?) -

క॥ గంగాధర విపులకృపా
పాంగ సుధాహాసుని విద్ధపావనదేహున్
పింగళనాగేంద్రుని ముని
పుంగవసన్నుతుని సుకవిపూజ్యునిఁ దలఁతున్. 8

2. గణసంఖ్య.

కవి కంఠపాశే-

తతోమ్యారస్తభ జ్నాభ్యాగణాస్సు (స్తేసు) ప్రకీర్తితాః 9

---

6. ఆనందరంగరాచ్ఛందములో 22వ పద్యమునకు పిమ్మట నున్నది

7. ఆ. రం. ఛం. లో ఆ 1 ప 23

కవిరాజగజాంకుశే-

క॥ ఒనరగ మ, య, ర, స, త, భ, జ, న
లనసివి యెసిమిది గణంబులని సత్కృపతో
నెనసినమతిఁ బింగళునకు
మనసిజ (తను) మధనుఁ డాగమంబులఁ దెలిపెన్. 10

3. గణోత్పత్తిః

చమత్కార చంద్రికాయామ్-
మయరసతభజన సంజ్ఞాః ప్రసూతాః 11
ఆంధ్ర భాషాయామ్-ఉత్తమగండ ఛందసి-

ఆ॥వె॥ చంద్రసూర్యవహ్ని చక్షుఁడౌ రుద్రుని
మూఁడుకన్నులందు మూఁడుగురువు
లుదయమయ్యెదాన నొప్పారె మగణంబు
అందు సప్తగణము లవతరించె. 12

కావ్యచింతామణి— తాతంభట్టు.

క॥ మగణమువలనన్ యగణము
యగణమువలనన్ జనించె నాగగణమ్మా
రగణమువలనన్ సగణము
సగణంబునను తగణంబు జననంబయ్యెన్. 13

క॥ తావలన జగణ మయ్యెన్
జానలనన్ భగణమయ్యె ఛందోగతి నా
భావలన సగణ మయ్యెను
భావింపగ జనకజన్యభావము గాఁగన్. 14

---

10. సులక్షణసారములో 246వ పద్యము

12. సు. సా లో 245వ పద్యము- ఇది భీమకవికృత మని ఇతర పుస్తకములలోఁ జెప్పబడినది పొరపాటనవచ్చును .

13. సు. సా. లో 247 వది

14. సు. సా లో 248 వది

క॥ అది గాన తల్లిదండ్రుల
కొదువకు వైరమ్మటంచు నొనరఁగ సుకవుల్
కొదుకక బంధుగణంబుల
గదియింతురురసలు దక్కఁగావ్య ముఖముగాన్. 15

కవిసర్వగారుడే-

సీ॥ జయవిజయంబులు శంఖ మహాశంఖ
ములనంగఁ బగటిజాల్వెలయుచుండు
రాత్రి జిత్రామయై రామసుప్తప్రసు
ప్తంబులుననియునుం బరగుచుండు
నీయెనిమిది జాలఁబాయక మగణాది
గా జనించె గణాష్టకంబు నరుస
నేజామునను గావ్యుఁ డెలమిగబ్బంబును
విదళింపఁబూను సవ్వేళయందు

తే॥ నుద్భవంబై సగణము ప్రయోగమునకు
శుద్ధిగాఁగూర్ప కురక విజ్ఞోడుపడఁగ
గణము లూహించికూర్చు విశారికుకవి
పద్యమొల్లఁడు బ్రతుకాశపడఁడు వాఁడు. 16

4. గణానాం గురులఘుస జ్ఞాం.

వృత్తరత్నాకరే-

ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్,
భజసా గౌరవంయాంతి మనౌతు గురులాఘవమ్. 17

ఆంధ్రభాషాయాం-గోకర్ణచ్ఛందసి-

---

15. సు. సా. లో 249 వది

16. సు. సా. లో 261 వది- ఆనందరంగరా ట్ఛందములో అ 1 ప 15- లిగాడు అనిగాక లిగాడు (= వెసుకఁబడినవాఁడు) అను నర్థము కూర్చుగోదావరి జిల్లాలో వాడుకలో గలదు.

17. ఆ. రం. భం. లో- అ 1 శ్లో 30

క॥ మొదల నడుమఁ దుదిఁ లఘువులు
వదలవు యరతలకు, వానివరుసనె భజసల్
విదితంబులు గురువులు తా
మొదలనడుమ మసలకెసఁగు, మొగి గురులఘువుల్. 18

విన్నకోట పెద్దిరాజు-

క। గురులఘువులు గలమగు; లఘు
గురులు, గురులఘువులు నెన్నికొన వహాములగున్,
గురులఘువులు త్రితయములై
మురువుననవి మగణ నగణము లనగఁ బరగున్. 19

ఆ॥వె॥ మగణరచన నాది మధ్యాంతలఘువులు
గలిగెనేని యరత గణములయ్యె;
నగణరచన మొదల నడుమను మఱియున్వ
లుండెనేని భ జ స లొప్పుమిగులు. 20

5. ఫలితార్థము

క। గల గురులఘువులవియె ను
నలకు తటభయల కాది నడుమచేర బరా
వలన తలకు కడముఖముల
నిల హావలకునిల్పు గణములన్నయు రామా! 21

గణాలు కల్పించే విధము-

'గ' ఇది గురువు. ఇవి రెండైతే 'గా' గణం.

'ల' ఇవి రెండైతే లలం.

మగణం । ⌣ . ఇది లగ మనిపించికొనును. హగణం ⌣ ।

ఇదే గల మనిపించికొనును.

---

19. విన్నకోట పెద్దిరాజు కావ్యాలంకారచూడామణి ఉ 7 ప 19

20. కా. గు. ఉ 7 ప 20

21. ఇది తిప్పల పద్యము- కాని రామసంబుద్ధిచేత లింగమసుంట తిమ్మకవికృత మని గుర్తుపడు మన్నది

ఇంక ప్రధాన గణాలకు-

మగణం	◡ ◡ ◡	జగణం	‒ ◡ ‒
యగణం	‒ ◡ ◡	భగణం	◡ ‒ ‒
రగణం	◡ ‒ ◡	సగణం	‒ ‒ ◡
తగణం	◡ ◡ ‒	నగణం	‒ ‒ ‒

6. ఇంక అక్కరజాతులకువచ్చెగణాలకు విస్తారము-

అనంత ఛందస్సు-

క॥ చాలుగను స్వరగురులిడి
లాలితముగ గురువుక్రింద లఘువు వెలుపలన్
ఓలి సమంబును దాపలి
వ్రాలునకు గురువుల నిలుపఁ బ్రస్తారమగున్. 22

క॥ ద్విత్రి చతుర్గురు భవముల
ధాత్రీధవ! రెండదక్క తక్కినగణముల్
మిత్రేంద్ర చంద్ర లనఁదగు
నూత్రాదిగణంబు మొదలనూత్రి నిలుపగన్. 23

ఇందుకు టీక * (—)

ఇందుకు పద్యము-

క॥ గల, నగణము లినుఁడిందుఁడు
నల, నగ, సల, భర, త; లింక నగగ, నవ, సలా
భల, భగురు, మలఘు, నవ, సహ,
తల, రల, నవ, నలల, రగురు, తగ నిందుఁ డజా! 24

---

22. ఇది అచ్చుపడ్డ సులక్షణసారములో లేదు- అ. రం. ఛం. అ 1 ప 55.

23. అనంతుని ఛందోదర్పణము అ 1 ప 18- సు. సా. లో ప 30

* కొన్ని యక్షరములు బొత్తిగాఁ దెలియుటలేదు- కాన కాళీ చేయబడినది.

24. ఇది కూడ అనంతుని ఛందములోనిదె- సు-సా-లో ప 21

సూర్యగణాలు, భానుగ్రగణాలు, చంద్రగణాలు. *
వీనికి సుదాహరణములు-

25 కమలనాభాసగం గంబు; కమలరూప
నసా, మనుదాంతిక నాంగసలల
మంత్రిధర భిలంబు, భద్రియశాయన్న
భగుసు, నంభోజాక్ష మగణలఘువు
భువనేశ్వరాయన్న సవ, మధువిధ్వంస
సహాము, పీతాంబర సంజ్ఞతలము
కేటభారి నలంబు, గజనరదాయన్న
నన, మహేశ యుననా నలలమయ్యె

26 రగంగురువు సేవరాజాయనంగాం బ
న్మాపలోయనంగం దగిణగురువు
నరహారియన గ, నరహారి, నరసింహ,
నాగిరోప్పు గగము, నలము, సలము. 25

7. మగణాది గణ లక్షణాలు.

(1) మగణస్య-

సాదాంగ మహాడామణి-

వర గ ధరాధిపై వనము, పచ్చని శాంతియు, సూర్యజాతియున్
నరయబుధుండు తద్గ్రహము, హాటకవర్ణ మతంబు, తత్ఫలం
బుమతుభ, మెన్నగా హరిణ యోనియు, వృశ్చికరాశి, నిర్జరే
శ్వర వరతారదైత్యగణ సంగతమున్ మగణంబు శంకరా! 26

---

1 ఈ సూత్రరకముల గణములు వరుసగాం జెప్పఁబడినవి-అనవసరమని కాపిచేయఁ బడలేదు

25- అనంతుని ఛందము అ 1 ప 17

26- అ-రం-ఛం- అ 2 ప 8 సు-సా-లో 250 ప

కవిసర్వగారుడే-

మ॥ ధరదైవంబు గ్రహంబుసౌమ్యుఁడుహరిదర్వర్గంబునత్కాంతియా
సురమూహింపగణంబు జాతి దలపించున్ శౌద్రియా యోనిదా
హరిణం బుజ్వలతార జ్యేష్ఠరస ముద్యజ్రాదృమారాశి నే
లు భద్రంబు ఫలంబు నామగణ మింపొందున్

బుధస్తుత్యమై. 27

ఉత్తమగండ ఛందసి-

క॥ దరణిజ శశిరవి బుధగురు
సురరిపు గురుమందఫణులు సారిది గ్రహంబుల్
పారి మ భ జ స న య ర త గ ణ
సరణికి ఛందోమతంబు చర్చింపంగన్. 28

గోకర్ణ ఛందసి-

గీ॥ కాశ్యపాత్రిపైశ్య కౌశిక గౌతమ
యలవసిష్ఠ భార్గవాంగిరసులు
మహితగోత్రి ఋషులు మ య ర స త భ జ న
తిట్లు నెనిమిదిగణములకెన్నఁబడును. 29

టీక. ఫలం భద్రం, రాశి వృశ్చికం, హరిణ యోని. హరి దర్వర్ణం, జ్యేష్ఠా నక్షత్రం, గ్రహం బుధుం డితఁడు సువర్ణ ఛాయ, శూద్రి జాతి, రౌద్రి రసం, దైత్య గణం. అధిదేవత భూమి,

---

27- ఆ-రం-ఛం- అ 2 ప 9

28- ఇది భీమనకృతమని దలచి కవిజనాశ్రయములోఁ జేర్చబడినది- ఆంధ్రసాహిత్య పరిషత్తువారి కవిజనాశ్రయము- సంజ్ఞా ప 27

29- తాటాకుప్రతిలో
మహితగోత్రి ఋషులు మయరసతబ్రిభలు
కిట్లన గణమునకు నెన్నబడదు
అని తప్పుగా నుండఁగా బైనఁజెప్పిన విధముగా నవరించితిని- కొంత పోలికతో నీ పద్యము అం-సా-ప- వారి కవిజ సంజ్ఞా 29 ప గా నున్నది

కాశ్యపస గోత్రిం, జనకం జయనామ యామలో మొదటి
జామున. భీమన మతం గ్రహం కుజుఁడన్నాడు. అంటే నేమి?
'బహునా మనుగ్రహార్థాయ' ప్రమాణమని యెరింగితి.
ప్రయోగసరణికి గణయోగ ఫలాలు-
చమత్కార చంద్రికాయాం-
క్షేమంసర్వగురుర్దత్తే మగణోభూమి దైవతః 30
సాహిత్యచంద్రోదయే-
సౌమ్యోపి మగణః క్రూరః క్రూరమ్ గణ ముపాశ్రితః
క్రూరగ్రహ సమాయుక్త శ్శత్రుదేశే బుధోయథా,
నరపతి, బుధః పాపయుతః పాపీక్షీణచంద్రోఽన్యథామతః 31
శ్రీధర ఛందసి-
మగణం బెప్పుడు శుభకర
మగు, నైనను గ్రూరగణము నది డాసినచో
బెగి చంపు, బుధుఁడు క్రూరుం
డగుగ్రహమును గదిసి క్రూరుడై చనుమాడిన్. 32
అలంకారచూడామణి.
కర్తుః కారయితుశ్చైన మగణోబుధ కర్తృకః
సగణేన సమాయుక్త సర్వకాలఫలప్రదః 33

30- అ-రం-ఛం- అ 2 సం 10

31- అ-రం-ఛం- 2 సం 11- తాళపత్రి ప్రతిలో నరపతి యను పదసంపుటి యధిక ముగాఁ గలదు

32- అ-రం-ఛం- అ 2 ప 12- సు-సా-లో 296 పద్యము: ఇది భీమనఛందములోనిది యని జెప్పఁబడినది

33- అ-రం-ఛం- అ 2 సం 13

కవిరాజ గజాంకుశే-
మగణంబు పద్యముఖమున
సగణముతోఁగూర్చి చెప్పజనుఁ గృతిమంతున్
దగఁ బద్యమందుఁ గర్తకు
నగణితముగ నర్థసిద్ధులగు సత్యముగన్. 34

కావ్యచింతామణి-తాతంబట్లు-

క॥ జగతిన్ గణములకెల్లను
మగణము కారణముగాన మగణముగనియ
న్నిగురించు గణము లెల్లను
దగ శుభ మొనరించు సెడు తగులగు దానన్ 35

ఉత్తమగండఛందసి-

క॥ రసలంజెప్పిన శుభమగు
జసలంజెప్పినను జయము సత్యన వన్పన్
నసలం జెప్పిన మేలగు
మసలంజెప్పిననుఁ గర్పమండలమేలున్. 36

మగణ, సగణ ప్రయోగస్య లక్షణా-
రఘువంశే కాళిదాసోక్తం-
'వాగర్థావివసం పృక్తౌ' ఇతి 37

అ-రం-ఛం- అ 2 ప 14- సు-సా-లో 290 ప ; కాని ఇది శ్రీధరుని [illegible] లోనిదని జెప్పఁబడినది

35- అ-రం-ఛం- అ 2 ప 15- సు-సా-లో 291 ప

36- సు-సా- 316వ పద్యమునకును, దీనికినిఁ జాల భేదము గలదు- అచ్చట [illegible] కర్తగాఁ జెప్పబడినాఁడు

37- అ-రం-ఛం- అ 2 సం 17

ఆదిపర్వాణ్యాన్ శబ్దశాసనేనోక్తం-
'శ్రీవాణీగిరిజాశ్చిరాయదధత' ఇతి. 38
ఏవం మగణ లక్షణం

(2) అథ యగణస్య.

వాదాంగ చూడామణి-

చ॥ జలమధిదైవమున్ రజితసన్నిభకాంతి కులంబు విప్రుఁడున్
ఫలముధనంబు తద్గ్రహము భార్గవుఁ డాతనివర్ణ మెన్నఁగా
వెలుపు జలంబు ధారకము తెల్లముగా ధనురాశి యోనియున్
బలుముఖ మగ్గణంబునునౌ యగణంబు కీశ్వరా! 39

కవిసర్వగారుడే-

సు॥ అఁరక్ దైవము వారి, బ్రాహ్మ్యము కులంబా, వన్నెతె
ల్పర్థమా
ఫలమా, యోని ప్లవంగి, మాగణము చెప్పన్ వానరంబాగ్రహం
బాశుకుఁడు రస బు దాఁగరుణ పూర్వాషాఢ నక్షత్రమి
మ్ముగాఁ గోరుండము గాదినా యగణ మొప్పన్ గోవిద
స్తుత్యమై. 40

టీక. ఉదక మధిదేవత, వర్ణం తెలుపు, కులం బ్రాహ్మం, ఫలం
ధనం, గ్రహం శుక్రుఁడు, నక్షత్రం పూర్వాషాఢ, ధనూ రాశి,
వానర యోని, మనుష్య యోని, కరుణ రసం, అగ్ని వైశ్య
గోత్రం, జననం విజయనామయామం రెండో జామున.

ఆగమప్రయోగ సరణి-

చమత్కార చంద్రికాయాం-
కరోత్యర్థానాదిలసు ర్యగణోవారి దైవతమ్. 41

38- అ-రం-చం- అ 2 సం 17

39- అ-రం-చం- అ2 ప 22- తాళపత్రి ప్రతిలో భేదముగా నుండుటయే గాక, అక్షరచరణములో గణములుకూడ తగ్గినవి- కౌన సంస్కరించితిని

40- అ-రం-చం- అ 2 వ 23- సు-సా-లో 251 వ

41 -అ-రం-చం- అ 2 సం 24

సాహిత్య రత్నాకరే-

ప్రకృత్యాయగణోనిత్యం శ్రీకరః కథ్యతే బుధైః
సఏవ వికృతిం యాతి సగణోనుగతో యది. 42

ఆంధ్రభాషాయాం-

గోకర్ణ ఛందసి-

క॥ సయలంజెప్పిన శుభమగు
జయలంజెప్పినను బతికి జయకీర్తులగుఁ
రయలం జెప్పిన నెంతయుఁ
బ్రియమగు మఱి మయలఁజెప్ప బెంపొనరించుఁ. 43

ఉత్తమగండ ఛందసి-

క॥ సభఁ జెప్పిన విభవంబగు
రభసంబునఁజెప్ప చేటు రయలంజెప్పఁ
శుభమగు నయలం జెప్పిన
నుభయము వర్ధిల్లునందు రుత్తమగఁ డా! 44

(3) శ్రీ రగణస్య

వాదాంగ చూడామణి-

చ॥ జ్వలనుఁడధీశు డాకులము క్షత్రియ సుప్పనకంబు కాంతి పే
పలరగ్రహంబు భూతనయుఁ డాతఁడర కృపువన్నె పావకా
ఖ్యలలితతార దైత్యగణ మయ్యజమోనియు మేషగాశి యుగ
ఫలము భయప్రదంబు రగణంబునకుఁ ద్రివశేషదివ్యతేజా! 45

42- అ-రం-చం- అ 2 సం 25

43- అ-రం-చం- అ 2 ప 26. సు-సా- 317 ప- తాళపత్ర ప్రతిలో వయలం అని ప్రారంభించుచుండగా వై పుస్తకముల ననుసరించి సయలం అని మార్చితి

44- సు-సా- 318 ప- ఇది భిన్నముగానున్నది

45- అ-రం-చం-. అ 2 ప 30

కవిసర్వగారు చే-

సం॥ గ్రహములు [illegible] రాశి మేషము గ్రహంబా భౌముఁడాతారసం
ప్రతిత కృత్తిక, దైత్యసూరగణము వైరాజ్యంబు వంశంబుమే
ష నెలి- [illegible]. ఫలము భీరసము శృంగారంబు, తత్కాంతికో
కనవచ్చ చ్ఛవిమిండ నారగణ మేకాలంబు నొప్పుఁ

భువిఁ. 46

[illegible]- [illegible] అధిదేవతి, క్షత్రియకులం, కాంతియెఱుపు, గ్రహమం
గారకులు, [illegible] వన్నెయెరుపు, నక్షత్రం కృత్తిక రాక్షస
గణం, మేషరాశి, ఫలం భీతి, శృంగారరసం, కౌశికసగోత్రం,
జనపదం పంచాలదేశం మూడవది.

[illegible]- నవగ్రహాలు గ్రహాలు. అరుసు పరిహారం ముందే
వ్రాసినది.

ఆనవగ్రహయోగ సరణి-

సాహిత్యరత్నాకరే-

రోగ్నిమధ్యలఘు నృత్తిం (?) ఛేతి. 47

వసుత్కార చాదిగ్రహాణాం-

[illegible] మధ్యలఘూ రగణోవహ్ని దైవతఇతి. ఇదం సత్యం. గ
యోగ విశేషాని చాది పరిగ్రహస్య(శ్రీకరమిత శాస్త్రం 48

టీక- గ్రహములును, అధిదేవతలును మిత్రత్వం, గణాలుం గూడ
నపుడు రగణం మంచిది. ఎటువలెనంటె-

సాహిత్యచంద్రోదయే-

రగణ శ్రీకరః పుంసాంయగణాయుగతోయది
గద్యపద్య పరిబంధాతత్రోదాహరణం కృతిః 4

---

46. అ. రం. భం. ఆ 2. ప 31. సు. సా. లో 252 టీ.

48. ఆ రం. భం. ఆ 2. సం 32

49- ఆ రం భం ఆ 2 సంఖ్య 33

ఆంధ్రభాషాయామ్ -

శ్రీధర ఛందసి-

క. పొగడందు పద్యముఖమున
రగణము యగణంబుగూడి రాగిల్లిన నీ
జగమంతయు నేలెడి వాఁ
డగుఁ గృతిపతి విభవయుక్తుఁడగుఁగవి వరుఁడున్. 51

రగణ సగణ యోగఫల విశేషం-

సాహిత్యచంద్రోదయే-

అనలానిల సంయోగం కరోతి విభుమంగిరే
మహానలభయం తస్మాద్భీమ జ్వాలా సమాకులమ్. 51

కవికంఠపాశే -

మారుత పూర్వేవ హ్యాన్నవహ్ని
భయం శుభోయుతో న్యేషామ్. 52

ఆంధ్రభాషాయామ్-

అసిధర్వణఛంధ-

కం. అనలానిల సంయోగం
బనుపమ కీలాకరాళమగు వహ్ని భయం
బొనరించుఁ గర్తృ గృహమున
ననుమానము లేదు దీన నండ్రు గవీంద్రుల్. 53

50- ఇది అధర్వణునిదని ఆ రం భం ఆ 2 ప 34 లో చెప్పబడింది సు సా లో 298 ప.

51 ఆ రం భం ఆ 2 సంఖ్య 36.

52 ఆ రం భం ఆ 2 సం 38

53 ఆ రం భం ఆ 2 ప 40 సు సా లో 300 ప.

(4) శ్రీ స గ ణ స్య

వాదాంగచూడామణిః-

చ. అనిలుఁడధీశుఁడున్, గువలయంబది కాంతి కులంబు హీనముగ్
జనుగ్రహమాశనైశ్చరుఁడు, చాలఁగ నల్పుఁడనెన్న, తౌలయా
దనరగ రాశి, స్వాతియగుఁదార, ఫలంబుక్షయంబు, దానవ
బొనరగణంబు, నామహిష యోని యగున్ సగణానకీశ్వరా! 5

కవిసర్వగారుడే-

సు. అనిలుండీశుఁడు స్వాతితార రుచిశ్వేతాభావమెన్నన్ గ్రహం
బినజుండౌ తులరాశి హైన్యముకులంబేపార క్షీణంబు దా
మును లబ్ధంబు భయంబు తద్రసము, కార్పోతెమ్మయిన్
యోని యొ
దును దైన్యంబు గణంబునాసగణ మెందున్గిర్తిప్రాచుర్యమై. 5

టీ.క:-అధిపతి వాయువు, స్వాతినక్షత్రం, ధ్వాయునల్పు, గ్రహం శని
హీనకులం, క్షీణఫలం, భయరసం, మహిష యోని, రాక్షస
గణం, గౌతమసగోత్రం, జనసం హశంఖ నామయామం
నాలవది.

భీమనమతం- బుధుఁడన్నాడు. అందుకు పరిహారం ముసుపె వ్రాసినది.

ఆదిప్రయోగ ఫల విశేషమ్-

సాహిత్యరత్నాకరమ్-

'వాయుగణేశ్రిమ' ఇతి. 56

---

54 ఆగం చం ఆ2 ప2 ప42సుసాలో253

55 ఆ రం చం ఆ 2 ప 43.

56 కొంత చెడిపోయినది కాని ఆ ర2 చం ఆ2 పం 44లో పూర్తిగానున్నది.

సాహిత్య చంద్రోదయే-

దేశభ్రమం సోప్యగురితి ఏవమస్తు (?) 57

అయితే నేమిగణకూటవిశేషం అరయదగును.

లక్షణాదినికాయమ్-

సర్వదా నిత్యస్సగణస్సయోగినాది (?)

కథమ్ శ్రేయఃకరిష్యతీతి. 58

సాహిత్యచంద్రోదయే

సగణస్సర్వ సౌభాగ్యదాయక స్సర్వతథా...కవిరాక్షసస్సే 59

అనంతపదవిన్యాస చాతుర్యంసరసం కవేః

బుధోయది సమీపస్థోన దుర్జ్ఞ (స్స) పురోయది. 60

కవిసర్వగారుడే-

గీ. సగణమగణములు పొసంగిన విభవంబు
రసగణంబు లెనయ ప్రబలు గీడు
రగణయగణయుతము రాజ్యప్రదంబగు
భయము లిరువురకును భయమువిడును. 61

సాహిత్రి చంద్రోదయమున-

సౌమ్యగ్రహాధిష్ఠితత్వాత్సగణ శ్శుభదాయకః
మిత్రామిత్రగణై స్సార్ధం సారిశ్శుభఫల ప్రదః
శుభగ్రహాసితేందె జ్ఞౌపాపామందార భాసురాః
బుధోవాసాయుతే పాపక్షీణ చంద్రస్సదా శుభః ఇతి. 62

---

60 ఆ రం చం ఆ 2 స 45 సు సా లో 319 ప.

61 ఆ-రం-ఛం- ఆ 2 ప 46 సు-సా-ప 319

62 ఆ-రం-ఛం- ఆ 2 సం 47

ఛప్పన్నే-

సగణం కానిదయితే నేమి గురుశుక్రగ్రహ వృద్ధగణాలు సమీపాన నున్నను వెనుక కుజగ్రహాధిష్ఠిత గణం లేకున్నా మంచిదని ఎరిగేది. 63

ఆంధ్రభాషాయాం-

అథర్వణ ఛందసి-

క. మునుకొని పద్యముఖంబున
ననిలగణం బిడ్డనాయురారోగ్యంబుల్
గొనసాగు దాని ముందట
ననలగణంబిడినఁబతికి నలజడి సేయున్. 64

ఇందుకు చెల్లుబడియున్నది.

సాహిత్య చంద్రోదయే-

సగణచ్ఛందసి జ్ఞేయోరగణస్య పురస్థితోయదిచ 65
అత్రోదాహరణమ్-సార్వభౌమకవిః-
అనలంబస్యహారంబమితోత్సాహ. 66

వృత్తరత్నాకరే-కేదారకవిః-
సుఖసంతాన సిద్ధ్యర్థమిత్యాహ. 67

(5) త గ ణ స్య

వాదాంగ చూడామణౌ-

చ. నెఱయనభంబు దైవమతినీలము శాంతియు నిద్రజాతి గీ
ర్వరుఁడుగ్రహంబుఁ గాంచనము వర్ణనుతంబు,ఫలంబుచెప్ప నై
శ్వర్యము తారపుష్యమియు వాలిన కర్కటరాశిమేషమౌ
నిరవగుయోని దేవగణమీశగణంబున కిందు శేఖరా! 68

---

63. కర్త పేరున్నది. కాని తెలుగులో నుండుటచే ననుమానింప దగి యున్నది.
64- ఆ. రం. ఛం. ఆ 2 సంఖ్య 50. సు. సా. లో. 303 ప.
65- ఆ. రం. ఛం. ఆ 2. సం 49.
66- ఆ. రం. ఛం. ఆ 2. సం 51.
67- ఆ. రం. ఛం. ఆ 2. సం 52.
68. ఆ. రం. ఛం ఆ 2 ప. 55. మూడవచరణములోని మొదటి గణము తప్పుగా నున్నది.

కవిసర్వగారుడే-

మ. అమరన్ మిన్నధి దైవమక్కులము బ్రాహ్మంబాగణంబెన్నదై
వము జీవుండుగ్రహంబు, నల్పుచుచి, యైశ్వర్యంబులబ్ధంబు, మే
షము దాయోని,రసంబు శాంత మలనక్షత్రంబు పుష్యంబుగా
శి మహిన్ గర్కటకంబునాఁదగణము త్సేకంబుగన్ జెప్పవె 69

భీమన-

క. మగణంబు శూద్రకులజుఁడు
భగణం బైశ్వర్యజాతి, బ్రాహ్మణ జాతుల్
నగణము, తగణము, యగణము;
జగణము నృపజాతి, యంత్యజులు రసగణముల్ 70

వ. అధిదేవత ఆకాశం, నీలవర్ణం, బ్రాహ్మణజాతి, గ్రహం
బృహస్పతి, అతండు కాంచనవర్ణం, ఫలమైశ్వర్యం, పుష్యమీ
నక్షత్రం, కర్కటరాశి, మేషయోని, దేవగణం, శాంతరసం
వసిష్ఠగోత్రం, జననం రామనాడు ఏడవజాము.
భీమనగ్రహం రాహుడన్నాడు. పరిహారంబు మనుపె
వ్రాసినది. 71

ప్రయోగసరణి-

సాహిత్యరత్నాకరే-

తో హ్మ (?) రంత్యలఘు సుఖముఖమితి (?) 72

అలంకార చూడామణిః-

గగనేశూన్యమితి. 73

కవికంఠపాశేః-

వ్యోమశూన్యం హి (?) తనుత యితి 74

69_ ఆ. రం. ఛం. ఆ. 2 ప 56. సు. సా. 254 ప.

70 _ ఆ. సా. ప. వారి కవిజానాశ్రయము సంజ్ఞా. ప 28

ఆంధ్రభాషవలన విశేషంగలదు. 75

సాహిత్యరత్నాకరే:-

నిత్యం భగణ సాన్నిధ్యాత్యర్వాభీష్ట ఫలప్రతః,
కర్తుః కారయితాశ్చైవ తగణోవ్యోమ దేవతః 76

ఇత్యత్రోదాహరణం :-

అమరుక కావ్యే:-

జ్యాకృష్టబద్ధ కటకాముఖపాణి పద్మమితి 77

ఆంధ్రభాషాయామ్

ఉత్తమగండ ఛందసి:-

క. తగణము తొల్లఁ బిమ్మట
భగణము గదియంగ నిల్పి పద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు
నగణితముగ నొదవు నాయురైశ్వర్యంబున్. 78

వ. ఇటువలె శుభగ్రహం కూడినను తనగుణం విడువనేరదని కొం
దరన్నారు. 79

కవితనయకర్తృకత్వాత్ ప్రకృత్యా (?) హాని దస్యగణః,
యథాఫలాండుః శ్రీగంధయోగేనకిం సుగంధోభవతి ఇతి.

శ్రీగంధంతోగూడినా వుల్లికూడినాతన మునుపటి గుణం
విడున నేరదు అనుట. 80

అంటేనేమి- తగణానికి అధిదేవత గగనం ఆ గగనం నిత్య
విభువు; గానతగణం మంచిది. 81

75- ఈవచనము స్థలము మారినట్లుగాఁ తోచుచున్నది.

76.- ఆ. రం. ఛం. ఆ 2 సం 57.

77- ఆ. రం. ఛం. ఆ 2 సం. 62.

78- ఆ. రం. ఛం. ఆ 2 ప. 58.

గీ. లలితముగ మంచిదని భువి వెలసినట్లు
గణములకు లక్ష్యముల వెల్లగాని వనిన
తగణజగణంబులకు వ్రాసెదను మహాక
వీంద్రయోగలక్ష్యంబులు వెతకినేను. 82

చమత్కారచంద్రికా:-
ఈశత్వమంత్యమ లఘుస్తగణోవ్యోమ దైత్యః 83

సాహిత్యచంద్రోదయే:-
తగణస్సర్వసౌభాగ్యదాయక స్సర్వదాభవేత్. 84

తాతంభట్లు:-
క. తగణంబున కధిదేవత
గగనంబది శూన్యమనుచు గాదని వలరన్
దగ దది, మిక్కిలి మంచిది,
గగనంబిది నిత్యవిభవు గావున, దెలియన్. 85

ద్వితీయసర్గంధే:
ఉ. సర్వఫల ప్రదాతయును, సర్వశరణ్యుండును, సర్వశక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుండును, సర్వగుణాఢ్యుండనైన చక్రి యిం
సర్వశరీరు లుర్విగత సంజ్ఞలఁజెంది నిశీర్ణమానులై
పర్వెడుచో నభంబుగతిబ్రహ్మముదాఁజెడకుండునెప్పుడున్ 86

వ. మరిన్నీ:-
నానాలంకారేషు:- 87
పదవాక్య ప్రమాణజ్ఞైర్మహాకవిభిస్తద్గ్రంథాదౌ. 88

---

83. ఆ. రం. ఛం. ఆ 2 సంఖ్య 59.
84. ఆ రం. ఛం. ఆ 2 సంఖ్య 60.
85 ఆ. రం. ఛం. ఆ 2 సంఖ్య 61. సు. సా. 307 ప.

తగణశ్శుభయుత ఇత్యంగీ కృతోభవేత్. ఇం
శబ్దశాస్త్రవాక్యం, మీమాంస పరిమాణం, తర్కశాస్త్రం.
ఈమూడు తెరగుల వారిచేత-సమర్థులైన వారిచేతననుట. 89

ఉదాహరణాని వక్ష్యామి-

సుమారసంభవే:-

అస్త్యుత్తరస్యాం దిశీతి-కాళిదాసవచనం. 90

తర్కభాషాయామ్:

బాలోఽపి మో న్యాయరయే ప్రవేశమితి. 91

కృష్ణభట్ట కృష్ణజయే:

పాయాదపాయా త్పరమస్య పుంస ఇతి. 92

కుసుమాయుధ వ్యాకరణే:

యేనాక్షర సమూహాన్నామ మితి. 93

మంత్రి మహార్ణవే:

ఓంకార పంజర శుకీమితి. 94

శంకరాచార్య మంత్రిదగ్పణే:

ఆధార పద్మవనఖేలన రాజహంస మితి. 95

పృథ్వీధరాచార్య సాహసాంక కావ్యే:

అన్యాత్సుహో యస్య సిస్గ్రహకి, యితి పరిమేళ (?) 96

---

90. ఆ. రం. ధం. ఆ 2 సంఖ్య 63.
91. ఆ. రం. ధం. ఆ 2 సం 64
92. ,, ,, ,, 65
93. ,, ,, ,, 66
94. ,, ,, 67
95. ,, ,, ,, 68

(6) జగణస్య

వాదాంగ చూడామణి:

చ. రవియధిదైవ మాదివసరాట్కులమున్, గురువిందకాంతియున్
రవిగ్రహ మెన్నఁగా నవఁడు రక్తపువర్ణము సింహరాశి సు
ద్భవమగు, రోగచూపఫలము, తారకయుత్తర, ధేనుయోని, చూ
నవగణమున్ దలంప జగణంబునకున్ ద్విదశేంద్రవందితా! 97

కవిసర్వగారుడే:

మ. అరుణుండేలిక, చాయ రక్తము, రసంబా వీర, మాయస్యయం
బరువై రాజ్యము, రాశిసింహము, గ్రహంబుల్లోనకు, వత్తారియు
త్తరరోగంబు ఫలంబు, యోనియిరవొందం ధేను, వమ్మానవం
బరుదారంగ గణంబు నా జగణ మింపారున్ జగత్పూజ్యమై 98

వ. అధిదైవత సూర్యుఁడు, క్షత్రియ కులం, రక్త వర్ణం, గ్రహాధి
సూర్యుఁడే, సోపి రక్తవర్ణః, సింహరాశి, ఫలంరోగం, ఉత్తరా
నక్షత్రం, ధేనుయోని, మనుష్యగణం, వీరరసం, భార్గవగోత్రం
జననం శ్రీరామనామ యానం, షట్సంజ్ఞా. 99

ఆది ప్రయోగ సరణి :

చమత్కార చంద్రికాయాం:

రుజాకరో మధ్యగురుర్జగణో భానుదైవతః. 100

సాహిత్య రత్నాకరే:

మధ్యే గురుర్జోరుజః 101

---

97 అ. రం. ఛం. అ 2 సం 71

98- అ. రం. ఛం. అ 2 ప 72. సు. సా. ప 225

100. ;, ., 73

101 అ. రం. ఛం. అ 1 ప 74

కవి కంఠపాశే:

భానుర్దుఃఖకర ఇతి. 102

కుమార సంభవే:

చతుర్ముఖముఖా ఇత్యాగావర్ణా జగణోఽపిచ
బ్రహ్మనామాంకితత్వేన కావ్యాదావతి శోభనమితిచ. 103

వర్ణోపిజగణశ్చైన బ్రహ్మనామాంకనే వేదా
బ్రహ్మనామ చకారాక్షర సంయుక్తం
చన్జగణా వ్యోదాప్రయాగ శుభకరమ్. 104

ఇందుకు లక్ష్యం- వామననామ శకున గ్రంథే:
విరించి నారాయణ శంకరేభ్య ఇతి
నుగణ సామర్థ్య మజాత్వా
ఏవంచోద్యమా కృతా, ఉచ్యతేఖలు. 105

ఓయి! జగణ సామర్థ్యం యెరుగఁబలికె ననుట. 106

సాహిత్య రత్నాలయే:

జగణస్సూర్య దైవత్యో రుజం హంతి నదోషకృత్
గణానాముత్తమాజ్ఞేయో గ్రహాణాం భాస్కరోయదా. 107

తథాచను: ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్. 108

కావచింతామణి - తాతంభట్లు:

అవివేకులు జగణంబును
భువి రోగము సేయుననుచుఁ బోనాడుదురా
కవివరులున్ శబ్దార్థము
వివరింపరు తమరుయుక్తి విదితముగాఁగన్. 109

---

102. అ. రం' ఛం. అ 2. ప 75
103 అ. రం. ఛం. అ 2 ప 76
104. అ. రం. ఛం. అ 2 ప 77
107. అ. రం ఛం. అ 2 ప 78
109. అ. రం' ఛం. అ 2 ప 79

మరిన్ని- మహాకవి ప్రబంధోదాహరణాన్ వక్ష్యామి. 110

మాఘకావ్యే:

శ్రియఃపతి శ్రీమతీతి 111

భారవే:

శ్రియః కురుణా మధివస్యితి. 112

ఉత్తర రామాయణే:

అలం కవిభ్యః ఇతి. 113

కాల నిధానే:

శ్రియ ః కరారోపిత రత్నముద్రికేతి. 114

మణిదర్పణే:

దివాకరం నమస్కృత్య ఇతి. 115

చప్పన్నే:

ప్రణమ్య లోకకర్తార మితి. 116

భోజరాజీయే:

సునీతిశాస్త్రం, నం (?) వైద్యం ఇతి. 117

గణితశాస్త్రే:

త్రిలోకరాజేంద్ర కిరీటకోటి ఇతి. 118

---

111. అ. రది. ఛం అ 2 ప 81

112- అ. రం. ఛం అ 2 ప 82

113- అ. రం. ఛం అ 2 ప 83

114- అ. రం. ఛం అ 2 ప 84

115- అ. రం. ఛం అ 2 ప 85

116- అ. రం. ఛం అ 2 ప 86

118- అ. రం. ఛని అ 2 ప 87

వీరార్య లక్షణాది నికాయమ్:
ప్రణమ్య విద్వజ్జన పారిజాతమ్. 119
సూర్య సిద్ధాంతే:
అచింత్యా వ్యక్తరూపమితి. 120

(7) భ గ ణ స్య

వాదాంగ చూడామణౌ:

ఉ. చంద్రుఁడధీశ్వరుం డమృతసారము కాంతియు, విట్కులంబు,త
చ్చంద్రుఁడె తద్గ్రహంబతని చాయయుఁ దెల్పు, వృషంబు రాశి,భో
గీంద్రసుయోని, దేవగణ, మీప్సిత సౌఖ్యము తత్ఫలంబునున్
జంద్రనితార యెన్నఁగను జంద్రధరాభగణానకెన్నఁగన్. 121

కవిసర్పగారుడే:

మ. పతి చంద్రుం, డహియోని, రాశి వృష, మా వంశంబుదై
వత మెన్నంగణమా ఫలంబు సుఖమా,వర్ణంబు శ్వేతంబు, సం
యుత నక్షత్రము చెప్పఁగా మృగశిరం బుద్యద్గ్రహంబా నిశా
పతి, హాస్యంబు రసంబునాభగణమొప్పన్మించె సన్మూర్తియై.
122

టీక. చంద్రుఁడధిదేవత, వర్ణం తెల్పు, ఉచ్ఛకులం, గ్రహంచంద్రుడు అతని వర్ణం తెల్పు, వృషభరాశి, సర్పయోని, దైవగణం, ఫలం సుఖం, నక్షత్రం మృగశిర, హాస్యరసం, అంగీరసగోత్రం జననం సుప్రనామం ఒకపరి. 123

---

119 అ- రం- ఛం- అ 2 ప 88

121 అ. రం. ఛం. అ. 2 ప 92. సు. సా. లా 256 ప.

122 అ రం. ఛం. అ. 2 ప 93

ఆది ప్రయోగ సరణి:-

సాహిత్యరత్నాకరే:-

దినకరముఖగ్రహాణామ్
ఇనశశివర్తతస్వరజని గుణం. 124

ఆంధ్రభాషాయామ్:-

కవిసర్వగారుడే:-

ఆ.వె. చంద్రుఁడేగ్రహంబు సరసనిల్చినవాని
వర్ణమై శుభాశుభంబు లిచ్చు
భగణము మగణంబు నొగినిలం దత్ఫలం
బిచ్చుదనకు చంద్రుఁడధీశుఁడగుట. 125

అథర్వణ ఛందసి:-

యగణంబు గదిసి చంపును
రగణముతోగూడి ఘోరరణ మొనరించున్
భగణమిక నొక్కచిత్రము
మగణముతోగూడ కాలమానము పతికిన్. 126

వ. భగణం ప్రత్యేకం కాని సకలశుభముల నీయజాలినందుకు లక్ష్యం. 127

శ్రీమదారామాయణ యుద్ధకాండ శేషేలంకాదహనము పట్టు కథ—అవక్రమిస్తున్న శుభమపేక్షించి భగణానకు చంద్రుడె అధిపతిన్ని, గ్రహముంగన్న అయ్యలభట్టు భగణ ప్రయోగం చేసినాఁడు. 128

---

124 ఆ. రం. ఛం. అ. 2 ప 94

122 ఆ. రం. ఛం. ఆ 2 ప 95

ఉ. శ్రీనుతమూర్తియైనరఘుశేఖరు తేజముఁబోలె పర్వుచున్
భానుసహస్రమండల విభాసి సమగ్రతర ప్రకాశుఁడై
మానుగమింటితోనొరయు మంటలు దిక్కుల గ్రమ్మనుగ్రివై
శ్వానరుడేపుతోనెసగెవానరరోషసముద్రుఁడో యనన్. 129

(8) న గ ణ న్య

వాదాంగచూడామణౌ:-

చ. గుణములకెల్ల నాకరము కోరి కృతీంద్రుని డాసియున్న దు
ర్గుణగణ దోషమున్ జెరుచు కోరినవస్తువినూత్నరత్న భూ
షణములనిచ్చుఁగావునఁ లసత్కవిశేఖరుఁ బెంచు సర్వ ల
క్షణములఁగల్గి యొప్పుబుధ సన్నుతమైనగణంబుశంకరా! 130

కవిసర్వగారుడే:-

మ. పరమాత్మం డధినాయకుండుజయసౌభాగ్యైకసామ్రాజ్యపూ
జ్యరమాసంతతులీగిలబ్ధిమునిజోపాంతస్థదుష్టాక్షరో
త్కరదోషాఢ్యగుణౌఘధూర్తగుణముల్ఖండించుటల్ చాల యె
వ్వరికిన్ గాదనరాదు నానగణమవ్యాజస్థితిన్ బొల్పగున్. 131

ఉత్తమగండచ్ఛందసి:-

క. శుభసుఖ మక్షయ ధనకన
కభయైశ్వర్యములంజేయుం గ్రమమునన్ గార్య
ప్రభులకు, కవులకు గృతులను
మభజసనయరత గణాలిమల్లియ రేచా ! 132

టీక—పరమాత్మ అధిదేవత అన్నారు, గాని నగణం సర్వ శుభదం. కనుక మిగిలిన కవీశ్వరులుయెన్ని వ్రాసినవారుకారు.

---

130 అ. రం. ఛం. అ 2 ప 98

131 అ. రం. ఛం. అ 2 ప 99. సు. సా. ప 257

132 మల్లియరేచన కవి జనాశ్రయములోనిది గాని ఉత్తమగండ ఛందస్సులోనిది కాదని సంశోధన విశదపఱచుచున్నది.

భీమనమతం—ఫలం ధనం. గ్రహం జీవుడు. కులం బ్రాహ్మ్యం. ధవళవర్ణం,

కవిసర్పగారుడము—బసవనమతము—జననం ప్రసుప్తయామం ఎనిమిదవది. 133

ఆదిప్రయోగసరణి:-

చమత్కార చంద్రికాయామ్:-

ధనాకరస్సర్వలఘుర్నగణో బ్రాహ్మ్యదైవతః 134

సాహిత్యచంద్రోదయే:-

నగణస్యసమీపస్థో దుర్గుణశ్శుభదోభవేత్,
అయఃకాంచనతామేతి స్వర్ణార్థిస్పర్శవేదినమ్. 135

ఆంధ్రభాషాయాం:-

(భీమ)న్నచ్ఛందసి:-

క. ఏగణము గదియునగణం
బాగణము సమస్తమంగళావ్యాప్తంబై
రాగిల్లునినుము పరసము
యోగంబై పసిండివన్నెనూనిన భంగిన్. 136

ఉత్తమగండ చ్ఛందసి:-

క. చందనతరు సంగతిఁబిచు
మందంబులు పరిమళించు మాడిక-నమందా
నందకరమైన నగణము
పొందున దుష్టగణవర్ణములు ప్రియమొసంగున్ 137

---

134 అ. రం. ఛం. సం 101

135 అ రం. ఛం. సం. 102

136 అ. రం. ఛం. సం. 104. సు. సా. ప 315

137 అ.రం. ఛం. అ 2 ప 105 సు. సా. 415 ప

కవికంఠపాశే:-

పర్వతానాం యథా మేరుః, సురానాం శంకరో యథా
మృగానాంచయథాసింహే, గణానాం నగణస్తథా. 138

ఆంధ్రభాషాయాం-అధర్వణచ్ఛందసి :-

గీ. పర్వతములందు మేరువుభాతియగుచు
సర్వసురలందు శంకరచందమగుచు
సరయమృగములయంద సింహంబుకరణి
గణములందెల్ల నగణంబు గరిమనెగడు. 139

నగణ ప్రయోగలక్ష్యాలు:-

నలోదయంబున:-'హృదయ సదసీ' యనుటను
శివభద్రంబున:- 'ప్రణమ సదసీ' యనుటకును జెల్లు
చుండును. 140

ప్రబంధపరమేశ్వరుండు అరణ్యా పర్వశేషప్రారంభకాలంబున
శుభమపేక్షించి నగణ ప్రయోగం చేసినాడు.

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరిపోవనిరస్తనీరదా
నరణములై దళత్కమల వైభవ జృంభణముల్లసిల్ల ను
ద్ధురతర హంస సారసమధువ్రత నిస్వన [illegible] చెలంగఁగాఁ
గరము వెలింగె వాపరముఖంబు [illegible] శాంతవేళఁజూడఁగన్ 141

(8) అక్షరఫలము [illegible]

కవిసర్పగారుడే:-

క. శివుసద్యోజాతాది
ప్రవిమల ముఖపంచకమునఁ గ [illegible] సము
ద్భవనమై [illegible] ఇ ఈ ఏ ఓ
లావిష్కృతనవియు నేఁబదైవరి [illegible] 142

---

138 అ. గం. ఛం. అ 2 ప 103

139 అ. ధం. ఛం. అ 2 ప 106 సు. పా. 314

142. అ. గం. ఛం. అ 2 ప 117.

క. ఆదులు పదియాఱ నంగ
కాదులు తానిరువదియును నైదునసంగా
యాదులు తొమ్మిదియనఁగా
నీదెస నక్షరములమరు నేఁబదియనఁజమన్. 143

ఇందుకువివరం—ఆదులు 16. అం అః అనువీనికి రుద్రుండె అధిదేవత- కాన అం అను అక్షరం విడువగానిల్చినవి పదిహేను- కాదులు 25. యాదులు శతోగూడి దొమ్మిదిన్ని. క్షకారము- కకార షకార సంయుక్తంబై భిన్నదైవతంబునుః ప్రత్యేక ఫలంబునగుట, క్షతోగూడియాదులు. 10. వెరసి అక్షరాలు 50. 444

ఈఅక్షరాలకు:-

క. ఫలములు, గ్రహములు, వర్ణం
బులు, నధిపాలకులును, బలములు నన్వయముల్
దెలిపి యిడవలయు గవితలు
పలికెడు వర్ణంబు లైదుపదులకు మొదలన్. 145

క. వేవిధముఫలంబు, రక్తిమ
వర్ణంబు, బీజమనిలంబు, గ్రహం
బాతనికి కులము బ్రాహ్మ్యము (1)
ఖ్యాతిగ విష్ణుండు పతి అకారంబునకున్ 146

క. పవనము బీజము దేవత
ల వనిగ్రహంబినుఁడు బ్రాహ్మ్యమన్వయము, రుచి
ప్రవణము గౌరవము, హర్ష
మవిరళఫలజాల మొసఁగు ఆ అక్షరమునకున్ (2) 147

క, ఇనుఁడ గ్రహ, మవని బీజము,
తనురుచి శ్యామంబు, తుష్టిదంబు ఫలంబా,
జననము బ్రాహ్మ్యము, కాముఁడు
గనుగొన నధినాయకుండు ఇ కారంబునకున్ (3) 148

క. అనలము బీజము, రవిగ్రహ
మనుపమ రుచిపీత, మన్వయము బ్రాహ్మ్యము, తు
ష్టినయంబు ఫలము, దేవత
యెనయఁగ శ్రీయెంచిచూడ ఈ మాతృకకున్. (4) 149

క. ఇలబీజము, నీలమురుచి,
ఫలంబు కామదము, గ్రహము భానుండు, బ్రాహ్మ్యం
బల రెడికుల, మధి దేవత
కలిత స్థితికాళితా ఉ కారంబునకున్. (5) 150

క. ధరబీజము, శ్యామరుచి,
తరణిగ్రహము, ఫలము కామదము, బ్రాహ్మ్యందా
వరవంశం, బధి దేవత,
యురుతరముగ దేవమాత ఊ మాతృకకున్ (6) 151

క. నీరము, బీజము, వర్ణము
గౌరము, బ్రాహ్మ్యంబు కులము, గ్రహమరుఁండు, కా
మారి తలంప నధిదేవత,
యారయ సుతహాని ఋ నకు నార్యజనోక్తిన్. (7) 152

శ. సలిలము బీజము, బ్రాహ్మ్యము
కుల, మినుఁడుగ్రహంబు, పుత్రికుల నాశముదా
ఫలము, రుచియంజనము, స
ట్టిలఁదావారాహిదేవి ఋ మాతృకకున్.(8) 153

క. గాలియు బీజము ఛాయా
పాలుడుగ్రహ, మన్వయంబు బ్రాహ్మ్యము, ఫలముఁ
బొలతి సుఖము వసంతుం
డేలిక, సితంబు ఛాయ ఏ మాతృకకున్ (9) 154

క. ఇనుడుగ్రహ మగ్నిబీజము
జననము బ్రాహ్మ్యంబు రుచిల సద్గార మలం
సునవాక్కది ఫలంబగు
నెనయ దర్పకుఁడు భర్త ఏ మాతృకకుఁ . (10) 155

క. ఘనవిధిబీజ, మరయగ
నినుఁడుగ్రహం, బమర వైద్యువినులు, బ్రాహ్మ్యం
బనఘకులము, రుచిర క్తిమ,
తనయ వినాశకము ఫలము తప్పదు ఐ కున్. (11) 156

క. గగనమణిగ్రహము, బీజము
గగనము, బ్రాహ్మ్యంబు కులము, గౌరమువర్ణం
బగు, ఫలము పుత్రనాశక
మగుతలపోయగను వసువులధిపులు ఓ కుఁ. (12) 157

క. ధరణియుబీజము, దుర్గయు
పరిపాలిని, యినుఁడుగ్రహము, బ్రాహ్మ్యము వంశం
బరయగ గౌరము వర్ణం,
బురుతరమోక్షదము ఫలము ఓ మాతృకకున్. (13) 158

క. సలిలము బీజము, బ్రాహ్మ్యము
కులము, విభూతిదము ఫలము, కుముదారిగ్రహం
బలఘు తనుకాంతి గౌరం
బలరెడి చాముండదేవి ఔ మాతృకకుఁ (14) 159

---

157. నాల్గవ చరణము యతిస్థానముసరి గా లేదు.

క. అంబుజ మిత్రుఁడుగ్రహము, కు
లంబది బ్రాహ్మ్యంబు, మునుఫలము దైర్యము, రా
గంబు వర్ణము, బీజం
బంబరమాహరుఁడు కర్త అమ్ మాతృకకున్ (15) 160

క. అనలము బీజము, బ్రాహ్మ్యము
జననము, భౌముండుగ్రహము. శతధృతి నాధుం,
డనుపమ రుచికాళిమ,
ఘనలక్ష్మియ ఫలమగున్ గకారంబునకున్. (16) 161

క. తెలుపురుచి, కులము బ్రాహ్మ్యము
నిలింపుఁడగు భానుఁడొండె నృపుఁ డుగ్రహము మం
గళుఁడగ్ని బీజమగు శ్రీ
కలిమియు తత్ఫలమగున్ ఖ కారంబునకున్. (17) 162

క. ధరబీజము, కుల మగ్రజ
మరయగ శోణంబు వర్ణమగ్నిజుండుగడుగ్రహం
బురు నిత్యఫలము శ్రీదము
కరివరదుఁడధీశ్వరుండు గ కారంబునకున్- (18) 163

క. బీజంబుదకము, గణపతి
రాజు, ఫలము కలిమి, కులము బ్రాహ్మ్యము, తెలుపై
రాజిల్లువన్నె, గ్రహము
భూజన్ముండగు ఘకార మున కెందుపయన్, (19) 164

క. నలువుఱవు గ్రహము భౌముడు,
ఫలంబు శ్రీదంబు, కులము బ్రాహ్మ్యము, వ్యోమం
బలరంగ బీజము, పతివేం
కటరంగ నృసింహుడాజ్ఞకారంబునకున్ (20) 165

1(15) నలువుఱవు (నలువు + ఉఱవు), సౌందర్యము అధికము

క. ఆశుగ బీజము, గ్రహమా
శశిజుఁడు, కులము.....యశో
నాశము, పతి వామనుఁడు ప్ర
కాశిత రుచిమేచకము, చ కారంబునకున్. (21) 166

క. నారోగము ఫల, మధిపతి
యారయసేనాని, బీజమగ్ని, నలుపు కా
వీర రుచి, కులము బ్రాహ్మ్యం
బారుచిర గ్రహము బుధుఁడు ఛ అక్షరమునకున్. (22) 167

క. గాము బుధుడు, రక్తిమ రుచి
యామయ నాశకము ఫలద, మగ్రజకులం,
బామహి బీజము, దేవత
హైమవతి, జ కారమునకు నాగమ ఫణితిన్ (23) 168

క. మృతిఫల, ముదకము బీజము,
సితేతరమునన్ను, గ్రహము శీతకరజుఁడా
పతిభైరవుఁ డగ్రజము
న్నతకులము ఝ కారమునకు నాశోభిల్లన్. (24) 169

క. జినుడధి నాథుఁడు, బీజము
ఘనపదము, సితంబువన్ను, గ్రహమిందుజుఁడౌ,
జనసము బ్రాహ్మ్యము, మరణము
మును ఫలమగునా ఞ కారమునకుఁ దలంపన్. (25) 170

క. కరువలి బీజము, దానవ
గురుండు గ్రహం బగ్రజంబు కులమగు బాధా
కరము ఫలస్థితి యగు, యం
గరుచి యెఱుపు, యముఁడు పతి ట కారంబునకున్. (26) 171

క. కులమగ్రజంబు, ఖేదము
ఫలము, తెలుపు ఛాయ, గ్రహము భార్గవుం, డీశుం
డల నిర్గతి, తనురుచి పిం
గళమగు తలపింపగా ఠ కారంబునకున్. (27) 172

క. శుభదంబు ఫలము, బ్రాహ్మ్యం
బభిజన్మము, గ్రహము శుక్రుఁడగు, పీతము, పై
ప్రభబీజము నుర్వీశుఁడు
ప్రభుండు డ కారమునకు విపశ్చిదనుజ్ఞన్. (28) 173

క. బీజంబు ధనము, ఫలదము
తేజోనాశకము, నల్పుదృఢరుచి, బ్రాహ్మ్యం
బాజననము, గ్రహము శని
రాజీవాసనుఁడు, పతి ఢా క్షురంబునకైనన్. (29) 174

క. నగనము బీజము, వర్ణం
బగురక్తిమ, కులము బ్రాహ్మ్యసుధిదేవతదా
నగువాణి, గ్రహము శుక్రుఁడు
నగణిత లాభంబు ఫలము ణా క్షురమునకున్ (30) 175

క. కరువలి బీజము, భుజగే
శ్వరుఁడధిపతి, గ్రహము గురువు, క్షాత్రము కుల, మం
గ రుచియు గౌర, మవిఘ్నో
త్కరహర్షము ఫలము దా త కారంబునకున్. (31) 176

క. త్రైరాజ్యము కులమధిపతి
మారుతభుగ్భుజుఁడు, గ్రహమమరగురుఁడు, ఫలం
బారణము, శాంతి శుక్లా
కారము, బీజంబు శుచి థ కారంబునకున్. (32) 177

క. ఇలబీజము, రుచిశ్యామము,
ఫలంబు ధృతి, గ్రహము గురుఁడు బాహుజమరయన్
గులమగు, నధినాథుఁడు దా
నలరఁగ నందీశ్వరుండు దా క్షరమునకున్, (33) 178

క. తెలుపైనట్టి గ్రహం, బధి
పాలుఁడు భాస్కరుఁడు, కులము బాహుజ, ఫలం
బోలి ధృతి, జలము బీజము,
క్రాలెడు రుచి, పీఠమగు ధ కారంబునకున్ (34) 179

క. గౌరము వర్ణము, వంశము
వైరాజ్యము, గురుడుగ్రహము వరుడీశుఁడగున్
భూరి పరితాపము ఫలము
నారయ బీజంబు ... నా క్షరమునకున్ (35) 180

క , , (36) 181

క. అనిలము బీజము, గ్రహమగు
శని, విఘ్నేశ్వరుఁడు భర్త, క్షోత్రము కులమా
తనురుచి గౌరము, ఫలముగ
ననుపడు రక్షోప్రదంబు ఫా క్షరమునకున్. (37) 182

క. ఆరోగ్యదంబు ఫలమూ,
గౌరమురుచి, బీజమవని, గ్రహమరయంగా
సౌరి, పతులమర వైద్యులు
నారాజాన్వయము బాక్షరమునకున్. (38) 183

క. ఆతోయము బీజంబగు,
ఖ్యాతిగదైవంబు భద్రకాళి, కులముదో
ర్జాతము, శనిగ్రహము, శుభం
బాతతఫలమెఱుపునన్నె భా క్ష రమువకున్. (39) 184

---

181 'ప'కు సంబంధించిన పద్యము మూలములోనె లేదు.

క, ఆభర్త కాలరుద్రుఁడు,
క్షోభఫలము, గ్రహమర్కజుఁడు, శ్యామంబా
శోభయు, జననము క్షాత్రం
బాభపదము బీజమరయ మాక్షరమునకున్. (40) 185

క. వెన్నెల రాయండుగ్రహము,
వన్నెతెలుపు, ఫలము లక్ష్మి, వైశ్యంబు కులం
బెన్నఁగకరువలి యేలిక
యన్నయ బీజంబుగాలి యా క్షరమునకున్. (41) 186

క. సిరిసైదోడుగ్రహం, బం
గరుచి యెఱుపు, బీజమగ్ని, క్షాత్రముకులమా
వరుఁడు కృశానుడు, దాగా
కరణంబు ఫలంబగున్ ర కారంబునకున్. (42) 187

క. అంగరుచి నల్పు, చితమా
తంగుఁడు, (?) పతి ఫలము జాడ్యము, గని గ్రహమా
రంగుబీజము ధరనే
కాంగ కులము వైశ్యమూలకారంబునకున్.

క. వైరాగ్యం బన్వయ మగు
నారోగ్యాయుష్కములు ఫలావళి. శ్వేతం
బౌరుచి, పతివరుణుఁడు, కమ
ఠారిగ్రహము, బీజ మొప్పు వా క్షరమునకున్.4(44) 189

క. పరిపాలిని కమల, నభం
(బరయఁగ) బీజము, శశిగ్రహము, వన్నియ బం
గరురుచి, విభూతిఫలవై
ఖరి, వైశ్యంబన్వయము శ కారంబునకున్. (45) 190

క. కమలారిగ్రహము, దైవము
ఖమణి, ఫలము ఖేద, మాశుగము బీజము, ర
క్తిమ చాయ, కులము వైశ్యము,
క్రమముగ నూహింప ష కారంబునకున్. (46) 191

క. పవనాప్తుఁడు దాబీజము,
దేవియువాణి- రుచియెఱుపు గ్రహము విధుడు- మూ
డవ కులము కులము, సంపద,
కవఁగూడుట ఫలము, దా స కారంబునకున్. (47) 192

క. వరుఁడీశానుఁడు, రజనీ
వరుఁడు గ్రహము, ముక్తిఫలము, వసుమతి సుశ్రీ
కర విజయము, రుచిగౌరము'
గడిమ కులము వైశ్యమగు హ కారంబునకున్. (48) 193

క. నలినారి గ్రహము, జాడ్యము
ఫలమగు, భూతములు పతులు, ప్రభగౌరము, స
తుఁ-లమును శౌద్రము, బీజం
బలరంగా జీవనంబు శా క్షరమునకున్. (49) 194

క. నరసింహుండధి నాథుం,
డరయగ్రహము రుద్రు, డన్వయము శౌద్రము, తె
ల్పురుతను రుచి, ఫలము శుభం
బరుదుగ బీజంబు మిన్ను క్ష కారంబునకున్, (50) 195

9. సంయుక్తాక్షర ప్రయోగము

తే. గీ. మొదలసంయుక్త వర్ణంబు గదిసెనేని
మఱువ కారెంటికిని గ్రహమైత్రివలయు
నిదివిచారింపరేనిఁ గృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁగూలు బిట్ట బిఱ్ఱు. 196

192 రెండవ చరణములో యతిస్థానము సరిగాలేదు.

196 సు. సా. లో. 242 ప

క. పొందెఱిఁగి యానుకూల్యము
బొందంగ, గూర్చి తగం బ్రయోగిం పకృతిన్
సందర్భింప గణాక్షర
బృందంబిర్వురకుఁజాలఁబ్రీతి యొనర్చున్. 197

క. తలపోసి గద్య పద్యా
దుల గణముల్ గ్రహములకు నుందొరయుడు మైత్రిల్
గలుగఁగఁ జెప్పిన హస్తా
మలకముగాదె ఫలంబు మహినిర్వురకున్. 198

ఉ. లక్కణమెంచికైత మొదలన్ సుగణాక్షరముల్ ఘటింప రెం
డక్కరనేలు నేలగలయంతయు, సూరెల రాచచేసి కాం
బ్లా (?)క్కట కొల్వగా మెఱసి యోజయ నిచ్చలుఁ బిచ్చ
లించు దా
పెక్కిడి గబ్బముల్ వెలయు నెల్లరు మెచ్చు(చునుందు)
రెప్పుడున్. 199

కవి కంఠపాశే:-
అక్షరే పరిశుద్ధేతునాయకో భూప ఉచ్యతే 200
చమత్కార చంద్రికాయామ్:-
న్యస్తా: కావ్యముభేవర్ణా స్తద్దైవ మూర్తయః
కర్తు : కారయితు, శ్రోతుః కల్పయంతి శుభాశుభమ్. 201

10. అక్షర గ్రహాలకు ఫలితార్థము.

తే. గీ. ఆదులకు రవి, కాదులకవనిజుండు,
చాదులకు బుధుఁడు, కవిటాదులకును
తాదులకును గురుఁడు, శని పాదులకును
యాదులకునెల్ల శశియుగ్రహములు రామ! 202

---

198 సు. సా. లో 244 ప

200. అ. రం, ఛం. ప 129

201. అ. రం ఛం. సం. 130 సు. సా. లో. 238 ప.

11. అక్షరాణాం వర్ణవివేకః

అలంకార సంగ్రహే :-

ద్విజాయితః పంచదశ పూజ్యాః కచటవర్గజాః
నృపాన్వయాస్త్ర పరవా వర్ణా ద్వాదశ సంస్కృతాః
యలహాశ్శషసా వైశ్యకులజాః పూజితాశ్చషట్,
శక్షరా శ్శూద్రకులజా స్త్రయోవర్ణాః ప్రకీర్తితాః 203

ఆంధ్రభాషాయామ్:-

అథర్వణచ్ఛందసి:-

క. వసుధామరులకుఁ గచటలు
వసుధాపతులకునుఁ దపరవలు, వైశ్యులకున్
యసహాలశషలును, శూద్రుల
కసమున శక్షరలుం జెప్పనగుఁ బద్యాలిన్. 204

కవిసర్వగారుడే:-

సీ. కాదిత్రివర్గవర్ణాదికి మౌక్తిక
వజ్రభూషలు తెల్పు వస్త్రచయము
తపవర్గ రవవర్ణ తతి కిణ్ణరాగంబు
తొడవులు వలువలు తొగరుచాయ
యలశషసహ బీజములకగు పుష్యరా
గా భరణములు పీతాంబరములు
శక్షరమ్ములకు నీలాలసొమ్ములు కారు
కొనునీలివన్నెల కోకలెల్ల

తే. వరుస నీనాల్గు తెఱఁగుల వర్ణములకు
ననుభవంబగు ద్రవ్యంబు నానబాలు
నాజ్యమును గమ్మదేనియ యాసవంబు
దీనిఁదెలియ కేగతిఁ గవియానుజగతి 205

---

203 అ. రం. ఛం. సం 128

204 అ. రం. ఛం. సం 126 ప సు. సా. లో. 239 ప.

205 అ. రం' ఛం. సం 133 సు. సా. లో.133 ప.

అనంతచ్ఛందసి:-

క. ఆదులు వర్గత్రియమును
భూదేవతలు, తపవర్గములు రవలుఁ ధా
తీయతులు, యలశమ సహ
లాదట నూరుజులు. శతురాఖ్యలు శూద్రుల్. 206

42. తత్త్వాక్షర:

వాదాంగచూడామణౌ:-

క. పరఁగఁగ అ ఆ ఏలును
వరుసఁ గచటతపయషలు ధ్రువంబుగఁ బడయుఁ
ధరబవన బీజములు గో
నరవాహన! సకలలోక వందితచరణా! 207

క. క్రమమున ఇ ఈ ఐ లును
రమణ ఖ ఛ ర ధ ఫ రసలును రాజిలఁబడయున్
విమలముగ నగ్నిబీజము
లమరఁగఁ దలపింప శంబరాంతక హరణా! 208

క. మన్నుగ ఉ ఊ ఓలును నా
యెన్నగ గజడదబలహలు నీపదియునునౌ
బన్నుగ భూబీజంబులు
పన్నగవరశయన బాణ ! పన్నగ భరణా! 209

క. ఆరయ ఋ ౠ ఔలును
సారపు ఘ ఝ ఢ ధ భ వళలు సరవిఁ బదియున్
దోరపు జలబీజంబులు
ఘోరాసురపురవిదార! గోధ్వజ కలితా! 210

---

206 ఆ. రం. ఛం అ 2 ప127

207 సు. సా. లో 209 ప

208 సు. సా. లో. 210 ప

209 సు, సా. లో 211 ప

210 సు. సా. లో 212 స కొని ప్రాగంథి పదము ఛిన్నముగానున్నది.

క. ౫ ౠ అం ఐ ఊ ణ నవలు
పలు వితములై వెలుంగు శక్తులు పదియున్
గలుగ గగన బీజముల నాఁ
దెల్లముగా మాదృవాది దివిజస్తుత్యా! 211

ఇది ప్రస్తరించు లక్షణములు:—

అ ఇ ఉ ఋ ౫ యీ అయిదువర్ణాల కిందను అ విడిచి ఆదులు పదిన్ని, కాదులు, యాదులు వ్రాస్తే యేర్పడును. ఇందులో అనలానిలవర్ణ సంయోగం పద్యాదిని రాకుండ బరిహరింపవలెను. 212

ఇందుకు ఫలాలు—

ఆంధ్రభాషాయాం:—

అథర్వణచ్ఛందసి:—

గీ. గగన బీజంబు పేదఱికంబు; వగపు
వాయు బీజంబు; మృతిఁజేయు వహ్ని బీజ;
మంబు బీజంబు సంతోష; మవని బీజ
మఖిలసంపత్కరంబు పద్యాదియందు. 213

13, అమృతాక్షర వివేక:

కవికంఠపాశే:—

అకచటతపయశ వర్గాదమృతం ప్రోక్తం విషాణి దీర్ఘాణి. 214

ఆంధ్రభాషాయాం:— 215

అథర్వణచ్ఛందసి:—

క. అమృతాక్షరములు హ్రస్వము
లమరంగ దీర్ఘములు విఫలము లనబడు వీనిన్
గ్రమమున అకచట తపయశ
సముదయమునఁ దెలిసి నిల్పఁజను పద్యాదిన్. 216

---

211 సు. సా. లో 213

214 ఆ. రం. ఛం అ 2 ప 137

216 సు. సా. లో 215 ప

దీర్ఘాలు విషాలై నందుకు లక్ష్యం:—
వేములవాడ భీమన్న:—

క. కూరడుగము, కాయడుగము
ఆరంగా నల్లి పచ్చడని యడుగము మా
పేరాటూద పోకడిగినన్
శారమ్మున (?) వేసెనట్టి బ్రాహ్మణుడు దెల్లెన్. 217

క. వినబడుదీర్ఘము విషమగు
ననియ నిజమ్మగును సంయుతాక్షర మైనన్,
మునుపటి గుణములు విడివడి
తనరన్, వేరొక్కగుణము దాల్చును రామా! 218

విశ్వేశ్వరచ్ఛందః-

క. శ్రీకారము ప్రథమంబున
ప్రాకటముగనున్నఁ జాలు బహుదోషములన్
వేకుంచి శుభములొసగును
ప్రాకృతము నినుము సోకు పరుసము బోలెన్. 219

టీక:- శ్రీకారంబెటువలె నంటె—శవర్ణ, రేఫ, ఈకారములు కూడగా శ్రీకారమాయెను. అందు శవర్ణ రేఫలకుగ్రహం చాదుర్యుడు. కనుక ఈకారానకు గ్రహంసూర్యుడు. వారిద్దరి కన్యోన్యమైత్రి. కనుక శవర్ణ ఈకారముల కధి దేవత లక్ష్మి. రేఫకు అగ్నిదేవత. అయితేనేమి అగ్నిలక్ష్మి ప్రదుండు. ఇందుకుసమ్మతి. 220

చమత్కార చంద్రికాయాం: ( ) 221

---

217 మూలములో 'పాకడిగిన' అనియున్నది.

218 అ. రం. ఛందః 2 ప 140 లో సంభోధనమాత్రము లేదు.

219. అ ఇది లక్షణసారములోనిది యని. అ. రం. ఛం. అ 2. ప 145 గా నుదహరింపబడినది. ఆదిపొరపాటని రుజువగుచున్నది. ఇట్లె ఈపద్యము సులక్షణ సారములోఁగూడ నుదహరింపబడినది.

220 అ. రం. ఛం లో. 142 క్రింది వచనము

221 ఉదాహరణ నీయ మరచినాడు. కాని అ.రం. ఛం అ 2 పం 143 గ నున్నది

కవికంఠపాశే:—

క. పంచమ వర్గాక్షరముల
నెంచింపకనేత్వి మిత్వమిడి కృతి మొదలన్
నుంచిన కృతిపతి మిక్కిలి
సంచలి తైశ్వర్యుఁడగుచు జదుగతిఁదిరుగున్. 222

క. చొక్కపు పయి శాక్షరములు
తక్కినవర్ణములయందు తలకట్టేత్వం
బక్కజముగఁ గొమ్ము దీర్ఘము
మక్కువతోనియ్యఁబతికి మంగళమమరున్ 223

గోకర్ణచ్ఛందసి:-ఋషిప్రోక్తే—
లక్ష్మీ ప్రదో.....చ్ఛేద్దుతాశనాత్ 224

వ. అనుట అగ్నియు లక్ష్మీప్రదుఁడైన దేవర అనిన్ని శ్రీకారం
లక్ష్మీస్వరూపమనిన్ని ఎరుగవలెను. 225

14. అక్షరాణాంగతయః

కవికంఠపాశే:-దైవన్యతిర్యగ్రౌరవదదావర్ణః (?) తత్రక్రమమ్.
లఘువోదేహ (?) కచటతపాఅధనరాదిషూ ఇతి. 226

ఆంధ్రభాషాయామ్:-

అథర్వణే:-

క. సురవర తిర్య గ్గౌరవ
వరగతులగు భూసురాది వర్గాక్షరముల్
గురులఘువులు నరసురగతు
లరిరాయ విఫాల; సోమయవనీపాలా! 227

---

222 కవికంఠపాశము సంస్కృత రచన. కావున నీపద్యము దెనిలోదో?

224 అ. రం. ఛం ఆ 2 సం 148, 149 లలో వేరువేరుగా చెప్పఁబడిన భాగమంతయు నిచ్చట ఒకటిగాఁ జెప్పబడినది. కాబట్టి యిదియె సరియైనదిగా భావించవచ్చును.

225 అ. రం. ఛం. ఆ 2 సం 144

227 ఇది అదర్వణ కృతము కాదు. ఈసంబోధనలు శ్రీధర ఛందస్సు (క్రీ.శ.1350) లోనివి యని దెలియుచున్నది.

కవిసర్వగారుడే:-

తే. నణనుజఇ షహీనంబగు వర్గపం
చకములఁగల్గు నక్షరములెల్ల
నెరయంగఁగుఱుచలై నిర్జర గతులగు
నిషదలై యుండిన నృగతులగును
న ఋఌ ౠ ఌ ఇ ణ మలు రేఫవిహీన
యాద్యష్టకమును దిర్యక్క్రమంబు
లగుగానిరేఫ యధోగతి యగు నిందు
ప్రత్యేకదళము లేర్పడఁగ వరుస

సీ. గీ సురనృగత్యక్షరంబులు శుభములొసగు)
మధ్యఫలద తిర్యగ్గత మాతృకాళి
నిరయగత వర్ణమొక్కటి నెరయఁగాదు
ప్రౌఢకవులు రచించు కబ్బముల మొదల, 228

అల్పప్రాణవర్గాః

అల్పప్రాణ వర్గాణాం ప్రథమతృతీయా అంతస్థాశ్చాల్పప్రాణాః
యథాతృతీయాస్తథాపంచమా ఐత రేసర్వేమహాప్రాణాః 229

అథర్వణచ్ఛందసి:-

క. అల్పప్రాణములతిమృదు
జల్పోచితవచన పంక్తి ఝ ఘ ధ భ మలా
నల్పకరోరాక్షరముబ
నల్పాటగునవి మహాయుత ప్రాణాబుల్. 230

అక్షరాణాంగద్యపద్యేన తత్తత్స్థాన ప్రయోగ నిషిద్ధా. 231

సాహిత్యరత్నాకర:

షల్సప్తరుద్రసంస్థాశ్శుక నరహచటే (?)
కలహాదాయకా॥ చతుర్థరీతి॥ 232

---

228 ఆ. రం. ఛం. ఆ 3 ప 149 మూలములో పోయిన కొంతభాగమును ఆ. రం ఛం. లోని పద్యమునుండెత్తి కుండలీ కరణములోఁ జూపించితిని.

229 ఆ. రం. ఛం. ఆ 2 సం 152 230 ఆ. రం. ఛం. ఆ 2 స 153

15 విషమాక్షర విచారము 233

ఆంధ్రోత్తమగండచ్ఛందసి:-

క. అకచట హాలనఁగ నేనును
బ్రకటితముగ ఋతుల గిరులఁబదు నొక్కింటన్
నికటముఁగ గూర్చి పద్యము
సుకవులు సత్రీభులకీ రశుభదము లగుటన్. 234

అనంతచ్ఛందసి:-

క. పురశర రసగిరి రుద్రుల
నరయ న కచటతపలిడుట యనుచితమయ్యా
క్షరములు నరచఛ జంబులు
బరిహరణీయంబు లాదిఁ బంకజనాభా! 235

కవిసర్పగారుడే:-

క. సంగతిగఁ గృతుల స్త్రీపుం
లింగంబగు శబ్దములు మొదల లెస్సగు నిల్పన్
వెంగలి బుద్ధి నపుంసక
లింగంబగు శబ్దమిడిన లేవు సుఖంబుల్ 236

రసగిరి రుద్రసంఖ్యలను రాదొన గూర్ప స్వరాదివర్ణముల్
వసుధహాకారమున్ క్షరట వర్ణచ వర్ణములన్ దలంపగా
నస జగడంబు వాగు లిడనైదగుచోట్ల హాలాది వర్ణముల్
బొసగదు చెప్పనాది రసముల్ చజముల్ గదియింప వర్ణ
ముల్ 237

అధర్వణే:-

క. ఌ ౠ ఋ ఋూ జ ఛ ఝ ఝ ఇ ట ఠ ఢ ణ
ధలు, నపబభములు, సరణలతతి, హాక్షులుక్

---

234 ఆ. రం. ఛం. అ 2 ప 155 సు. సా. ప 217

235 ఆ. రం. ఛం అ 2 ప 157 సు. సా. ప 218

236 ఆ. రం. ఛం. అ 2 ప 160. సు. సా. లో 265 ప.

237 సు. సా. లో 219 ప.

నెలకొనఁబద్య ముఖంబున
నిలుపరు సత్కవులు శాస్త్రవిద్యము లరుటన్. 238
ఇందుకు ఆదికవిలక్ష్యములు—భీమన్న:-

చ. నాయమది సీతపోత వసుధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుడు, జాహ్నవి వారధి, సూరుడంజనీ
ప్రియతనయుండు సింగన విభీషణుడా గుడిమెట్ట లంక నా
జయమును బోత రక్కసుని చావును నేడవనాఁడు సూడుడే. 239

టీక. 1 హకారం 5 సకారం 11 ధకారం

శరభాంకుడు:-

ఉ. చాపముగాన హర్యమును, చక్రిని బాణముగాఁగ నారిగాఁ
బాపవరేణ్యుజేసి తలపన్ త్రిపురంబులఁ గాల్పవే మహా
దీపిత తీవ్రకోపమున దేవత లెల్లనుతింప నాఁటి విల్
పాపపు డిల్లిమీఁదదెగఁ జాపగ దే శరభాంక లింగమా !

టీక-చకారం, 6హకారం, 11 క కారం. ఇట్లసఎరుంగవలెను.240

16 దేవతా వాచక భద్రి వాచకాలు

కవికంఠపాశే:-

దేవతా వాచకాశ్శబ్దాయేచ భద్రాది వాచకాః
తే సర్వేనైవ నింద్యాస్స్యుర్గణతో లిపితోఽపి వా, 241

సాహిత్య చూడామణౌ:-

అథసిద్ధి ప్రణవాది శ్రీచంద్ర సూర్య దీర్ఘాయుః
ఆరోగ్యకుశల వాణీసాగర మేఘాది మంగళాశ్శబ్దాః 242

ఆంధ్రకవిసర్వగారుడే:-

క, తరణీందు భద్రసాగర
గిరికుశలారోగ్య మేఘ గీస్తుత్యాయు

---

238 సు. సా. లో 220 ప 239 సు. సా. లో 239 ప

240 సు. సా. లో 224 ప

241 ఆ. రం. ఛం ఆ 2 ప 164

242 ఆ. రం. ఛం. ఆ 2 ప 165

స్ఫురదముల కీర్తి సుమనో
త్కరాది వాచకము లిడఁగఁదిరుఁ బద్యాగిన్ 243

గీ. దేవతావాచకముల వర్తిల్లె నేని
భద్రవాచకములఁగూడి పరగె నేని
సగణ సంపర్కలబ్ధితోఁ దగియె నేనిఁ
గూరసంయుక్త లిపులైనఁ గూడు మొదల. 244

కావ్య చింతామణి—తాతంభట్లు—

క. నిరుపమ కావ్యాదిని సుర
వర భద్రాది ప్రశస్తవాచక పదముల్
బెరసిన దదుష్టగణా
క్షరదోషములన్ జయించిన సంపద నిచ్చున్. 245

అనంతచ్ఛందసి:-

క. తనరఁగ శుభవాచకములు
ఘనమలరగ దేవవాచకంబులునై పే
ర్చిన గణములు వర్ణంబులు
నవిండ్యములు గృతుల మొదల నహిపతి శయనా! 246

దేవతా వాచకంబులకు లక్ష్యములు—

ఏకావళియందు 'ప్రాలేయాచల కన్యకా' యనుట; కల్పనల్లరి యందు 'హేరులు (?) మవలంజేయును; మరియు ఉభయకవి మిత్రి విరాటపర్వస్యాగా [శ్రీయున' గౌరీనాబరి'గు చెల్వకు' ననుట గల్గియుండును. 247

భద్రతా వాచక లక్ష్యములు.-

కాళిదాసస్య శ్యామలా దండకాదా వ్యక్తం 'జయ మాతంగ తనయే, జయ' ఇతి; నంది తిమ్మయ త్రిస్థలి దండకం 'విజయ నగరిన్ హేమకూటంబునన్ నిల్చి పంపా విరూపాక్షునిం గొల్చి' యనుట గల్గియుండు, నిటున..... 24

243 ఆ. రం. ఛం. ఆ 2 ప 166 244 ఆ. రం. ఛం. అ. ప 2 167
245 ,, ,, 168 246 ,, ,, 169